RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 158 | శుక్రవారం, 27 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-



## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!

- అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు
- ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది

## రేవంత్ దూకుడు

# ఎందుకో?



- చంద్రబాబు నాయుడు స్కూల్ నుంచి వచ్చిన వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- స్కూల్ ఒక్కటే అయినా సిలబస్ మాత్రం వేరుగానే ఉంది.
- ఇప్పటికీ తన గురువు చంద్రబాబు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు
- అలాగని రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టరనుకోండి
- ఓటు బ్యాంకు ఉన్న వారు, సామాజికవర్గం కోణంలోనూ చూసి ఆయన ఆచి తూచి ప్రతి అడుగు వేస్తారు
- ఎందుకంటే చంద్రబాబు నాయుడు ప్రత్యర్థిని అరెస్ట్ చేయాలంటే ఎంతో ఆలోచిస్తారు
- అన్ని రకాలుగా రాజకీయంగా అంచనాలు వేసుకుంటారు.

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కూల్ నుంచి వచ్చిన వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలుగుదేశం పార్టీలోనే ఆయన శాసనసభ్యుడిగా ఎన్నికయ్యే ఛాన్స్ లభించింది. ఇప్పటికీ తన గురువు చంద్రబాబు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు. అలాగని రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టరనుకోండి. అది వేరే విషయం. అయితే చంద్రబాబు నుంచి రాజకీయాలను రేవంత్ రెడ్డి నేర్చుకోనట్లుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారు. చంద్రబాబు వద్ద రాజకీయ శిష్యరికం చేసిన వారైతే ఇలా వ్యవహరించరన్న వ్యాఖ్యలు నెట్టింట .

## కంటోన్మెంట్ లో పని చేస్తున్న ఆర్పీ లను (రిసోర్స్ పర్సన్స్) రెగ్యులర్ చేయాలి

- ఎమ్మెల్యే శ్రీ గణేష్..

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే..



కంటోన్మెంట్ , తెలంగాణ సేన న్యూస్ 26: కంటోన్మెంట్ లో పని చేస్తున్న ఆర్పీ లను (రిసోర్స్ పర్సన్స్) రెగ్యులర్ చేయాలని, జీవో నెం 60 ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని, అలాగే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని కోరుతూ... సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం వినతిపత్రం అందజేశారు .పట్టణ ప్రాంతంలో పేదరిక నిర్మూలనకు కృషిచేస్తున్న మెప్మా లో పనిచేస్తున్న ఆర్పీ ( రిసోర్స్ పర్సన్స్) లు ఎంతో కష్టపడి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అందిస్తున్నారని సీఎంకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ వివరించారు .అలా ఎంతో మంది రిసోర్స్ పర్సన్స్ ఏళ్లతరబడి పనిచేస్తున్నారని వారిని శ్రమను గుర్తించాలని వారిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్స్ ,కాంట్రాక్ట్ ఉద్యోగుల లకు సంబంధించిన ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని, అలాగే రూ. 10 లక్షల జీవిత బీమా కల్పించాలని ముఖ్యమంత్రి ని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇకలేరు



న్యూ ఢీల్లీ, తెలంగాణ సేన న్యూస్ : గురువారం రాత్రి అస్వస్థతకు గురైన ఆయనను.. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ సింగ్1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు.. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు అందించారు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్‌కు పేరు ఉంది. 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టారు. ఐదు సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని పలువురు నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ తో పాటు పలువురు సంతాపం ప్రకటించారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేత



హైదరాబాద్

గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్ల తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## నిబంధనల

# రైతు భరోసా!

- అదాయపు పన్ను చెల్లించే వారు, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులకు.. ఈ పథకం వర్తించకుండా ప్రభుత్వం చర్యలు
- ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం తరహాలో.. ఈ పథకాన్ని సైతం అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తున్నట్లు సమాచారం.
- ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10,000 పెట్టుబడిగా ఇవ్వనుంది.
- ఇక సాగు భూములు కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ ఇన్ఫర్మేషన్ వినియోగంపై సైతం ప్రభుత్వం దృష్టి



రాష్ట్రంలోని రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని తీసుకు వచ్చింది. రైతు బంధు పథకాన్ని ఏడెకరాల వరకు పరిమితి విధించింది. అయితే అదాయపు పన్ను చెల్లించే వారు, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులకు.. ఈ పథకం వర్తించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం రైతు భరోసా మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం తరహాలో.. ఈ పథకాన్ని సైతం అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కుటుంబంలో ఎంతమంది పేరిట భూమి ఉన్నా.. అందరిని ఒకే లెక్క కట్టి కుటుంబాన్ని ఓ

## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ

- అస్వస్థతకు గురైన కాంగ్రెస్ మాజీ అధినేత్రి
- కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు
- తల్లి వెంటే ఉన్న ప్రియాంక గాంధీ



## ఇకపై బెనిఫిట్ షోలు

# ఉండవు

- సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సీఎం
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీలో సినీ ప్రముఖులు
- సుమారు 50 మందికి పైగా సినీ ప్రముఖులు సమావేశం
- చిత్ర పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చ
- అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం
- శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు





తెలంగాణ సేన

## సంపాదకీయం

### సేవాదళ్ స్ఫూర్తితో నిర్మాణాత్మక రాజకీయాలు

నన్ను మొదట ఆకట్టుకున్నది వారి గానమే. రాజకీయ సమావేశాలలో పాటలు పాడడం అసాధారణం కదా. గాయకుడు శ్రావ్యంగా పాడుతున్నాడు, మరాఠీ చరణాలను నేను అర్థం చేసుకోలేకపోయినా పాట భావపూర్ణంగా ఉన్నది. ఆ గాయకుడు సంజీవ్ సానే. అతడొక కార్మిక నాయకుడు, బుద్ధి నైశిత్యమున్న రాజకీయ వ్యూహకర్త. ఆ తరువాత బృందగానం ప్రారంభమయింది. ప్రధాన గాయకుడు సంజయ్ ఎమ్‌జి. వృత్తిరీత్యా ఇంజనీరింగ్ ప్రొఫెసర్. నిమ్నజాతులకు చెందిన యువజనులకు థానేలో ఒక 'సంస్కార్ శివిర్'ను నిర్వహించిన వివేకశీలి. ఆయన పేరులోని ఎమ్‌జి అన్న అక్షరాలు 'మంగళ గోపాల్'ను సూచిస్తాయి.. మంగళ తల్లి పేరుకాగా గోపాల్ తండ్రిపేరు. తన పేరులో అమ్మానాన్న పేర్లను చేర్చుకున్న సంస్కారి. నిషా శివుర్కార్ ఏ పాటా పాడలేదు. అయితే ఈ వినమ్రశీలి భర్తలు వదిలివేసిన, గెంటివేసిన 'పరిత్యక్త' మహిళలను సంఘటితం చేసిన సామాజిక కార్యకర్త. ఇది నాకు ఎంతో సంతోషం కలిగించింది. ఇక దృఢ సంకల్పుడు అయిన విలాస్ భోంగాడె యువ దళిత క్రియాశీలి. తన చేతల ద్వారానే తాను చెప్పదలుచుకునేది చెప్పే ఉద్యమకారుడు. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం థానేలో సమాజ్‌వాది జనపరిషత్ ప్రారంభ సమావేశంలో వీరందరూ నాకు తటస్థించారు. అదే వారితో నా మొదటి పరిచయం. అంతేకాదు శక్త్యుత్సాహాలు పరిపూర్ణంగా ఉన్న మహారాష్ట్ర ప్రజా జీవితంతో కూడా నాకు అదే మొదటి పరిచయం ఆదర్శవాదం, ప్రగతిశీల భావజాలం, భావచైతన్యం, క్రమశిక్షణ సమ్మిళితమైన ఈ యువ రాజకీయ క్రియాశీలురులో ఏదో ఒక ప్రత్యేకత ఉన్నది, సందేహం లేదు. నాకు సుపరిచితమైన ఉత్తర భారతావని సామాజిక రాజకీయ క్రియాశీల ప్రపంచానికి ఇది పూర్తిగా భిన్నమైనది. వ్యక్తిత్వాలలోను, ప్రతిభా పాటవాల వ్యక్తీకరణలోను విలక్షణులు అయిన ఈ మరాఠీ క్రియాశీలురులో అనేక సామ్యాలు కనిపించాయి. ఏ సంస్థ నుంచి వీరు ప్రభవించారు అని ఆశ్చర్యం కలిగింది. తెలుసుకోవాలన్న ఆసక్తి జనించింది ఎవరో ఒకరు 'సేవాదళ్' అని అన్నారు. అవును వీరంతా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ సంస్థకు చెందినవారే.రాష్ట్ర సేవాదళ్ (ఆర్‌ఎస్‌డి లేదా సేవాదళ్)ను 1941లో సోషలిస్టులు స్థాపించారు. అప్పటికివారు ఇంకా భారత జాతీయ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఉన్నారు. జాతీయవాదం, సామ్యవాదం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, హేతువాదంకు నిబద్ధమైన ఒక యువజన స్వచ్ఛంద సంస్థే రాష్ట్ర సేవాదళ్. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు పోటీగా సేవాదళ్ ఏమీ ఏర్పడలేదు (ఆరెస్సెస్‌కు అప్పట్లో అంతగా రాజకీయ ప్రాధాన్యం లేదని మరి చెప్పనవసరం లేదు). సంఘ్, సేవాదళ్ మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అయినా రెండిటి మధ్య ఒక సామాన్యాంశం ఉన్నది.. రోజూ 'శాఖ' సమావేశాల ద్వారా బాలలు, నవ యవ్వన యువకులను సంఘటితం చేయడం ఈ రెండు సంస్థల ప్రధాన కార్యకలాపంగా ఉండేది. ఈ దైనందిన సమావేశాలలో వారు ఆటలు ఆడేవారు, వ్యాయామం చేసేవారు, సాంస్కృతిక కార్యకలాపాలలో పాల్గొనేవారు, సైద్ధాంతిక చర్చలు జరిపేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆర్‌ఎస్‌డి కాంగ్రెస్ నుంచి నిష్క్రమించింది. సోషలిస్టు పార్టీలకు, ఏ ఒక్క సోషలిస్టు పార్టీకి అనుబంధ సంస్థ కాకుండా వాటితో సన్నిహితంగా పనిచేసేది. సేవాదళ్ అస్తిత్వ మొదటి దశాబ్దంలో దానికి చైతన్యశీల, స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందించిన ధీమంతుడు, దీక్షాదక్షుడు పాండురంగ సదాశివ్ సానే (1899%-%1950). సానే గురూజీగా మహారాష్ట్రలో ప్రతి ఒక్కరికీ గౌరవనీయుడు. తొలుత ప్రస్తావించిన థానే సమావేశంలో నేను విన్న పాట %-%ఖరా తో ఏక్చి ధర్మ/ జగాల ప్రేమ్ అర్పావె%-% సానే గురూజీ విరచితమే. ఆ పాట పాడిన సంజీవ్ సానే పేరు గురూజీ గౌరవార్థం పెట్టిందే. సానే గురూజీని ఏమనాలి? ఒక సోషలిస్టు నాయకుడు అనవచ్చునా? కేవలం అలా భావించడం ఆయన్ని గౌరవించడం కాబోదని అనుకుంటున్నాను. ఆయన ఒక అజ్ఞాత కార్యకర్త, ఒక నిరుపమాన నిర్మాణదక్షుడు, ఒక నిర్భీక నిరసనకారుడు. ఎటువంటి అన్యాయాన్ని సహించలేని సానే గురూజీ ఒక గాంధేయవాది, ఒక జాతీయవాది, ఒక సామ్యవాది, అదే సమయంలో ఆయన ఒక ఋషితుల్యుడు. ఆయన ఉద్రేకపూరిత ప్రసంగాలు, ఉత్తేజకర రచనలు మహారాష్ట్ర యువజన ప్రపంచాన్ని చైతన్యపరిచాయి. ముఖ్యంగా ఆయన తన మాతృమూర్తి గురించి రాసిన 'శ్యాంచీ ఆయీ' మహారాష్ట్రలో అనేక తరాల వారి మనస్సులపై చెరగని ముద్ర వేసింది. ఆయన 'భారతీయ సంస్కృతి' మన చిరంతన సంస్కృతిపై ఒక కొత్త అవగాహనను కల్పించింది. మూఢ నమ్మకాలు, మత మౌఢ్యాన్ని ఆయన నిర్ద్వంద్వంగా ఖండించేవారు. తెగ, విశ్వాసం, కులం, జెండర్ ప్రాతిపదికన ఎవరి పట్ల వివక్ష చూపని అద్వైత దర్శనం ఆయనకు స్ఫూర్తి. మరో 82 ఇతర సంస్థలతో కలిసి ఆర్‌ఎస్‌డి, ప్రస్తుత అధ్యక్షుడు నితిన్ వైద్య నేతృత్వంలో ఒక ఏడాది కాలంగా నిర్వహిస్తున్న 'సానే గురూజీ 125వ జయంత్యుత్సవాలు ఇటీవలే ముగిసాయి. మహారాష్ట్ర ప్రగతిశీల రాజకీయాలలో సేవాదళ్ అడుగు జాడలను గత మూడు దశాబ్దాలుగా నేను గమనిస్తూ వస్తున్నాను. అది అనేక సంస్థలకు స్ఫూర్తిగా నిలిచింది. ఛాత్ర భారతి, సమాజ్‌వాది మహిళా సభ, ముస్లిం సత్యశోధక్ సమాజ్, సమాజ్‌వాది అధ్యాపక్ సభతో పాటు భారతీయ భాషల మధ్య ఒక మేధో అనుబంధాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన అంతర్ భారతి, నిర్మాణాత్మక కార్యకలాపాలకు ఏర్పడ్డ సేవాపథక్, ఎస్‌ఎమ్ జోషి సోషలిస్ట్ ఫౌండేషన్, సానే గురూజీ మెమోరియల్ ట్రస్ట్ మొదలైనవి సానే గురూజీ స్ఫూర్తిదాయక వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నాయి. మహారాష్ట్రలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అందరూ రాష్ట్ర సేవాదళ్‌తో సంబంధమున్నవారే కావడం గమనార్హం. రాజకీయ నాయకులు ఎస్‌ఎమ్ జోషీ, మృణాల్ గోరే, మధు దండావతే, బాపు కల్దాటెబీ సామాజిక క్రియాశీలురు సుధా వెర్దె, ప్రమీలా దండావతే, నరేంద్ర దభోల్కర్, హమీద్ దల్వాయి, బాబా అధావ్, మేధా పాట్కర్‌బీ సినీనాటక రంగాలకు చెందిన శ్రీరామ్ లాగూ, నీలూ ఫూలే, స్మితా పాటిల్‌బీ మేధావులు ఆచార్య జావదేకర్, గణేష్ దేవి మొదలైనవారు విశేషంగా ఎన్నదగినవారు. రాష్ట్ర సేవాదళ్‌కు తన అస్తిత్వ మొదటి రెండు దశాబ్దాలలో ఉన్న శక్తి సామర్థ్యాలు ఇప్పుడు లేవు. అయితే మన రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాన్ని సంరక్షించుకునేందుకు తప్పనిసరి అయిన విశాల దృక్పథంతో కూడిన ప్రయోజనకర రాజకీయాలకు ఒక విశిష్ట నమూనాను ఆ సంస్థ సమకూరుస్తుంది. ఒకటి మాత్రం స్పష్టం: మన గణతంత్రరాజ్య వ్యవస్థ కూల్చివేతకు ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలను ఎన్నికలలో బీజేపీకి గట్టి పోటీ నివ్వడం ద్వారా మాత్రమే ఎదుర్కోలేము, నిరోధించలేము. దేశ పౌరులను ప్రగతిశీల రాజకీయ విద్యావంతులుగా చేయడం, యువ తరాల వారిలో రాజ్యాంగ విలువలను పాదుకొల్పడం, సమస్యలపై సృజనాత్మకంగా ఆలోచించడం, వాటి పరిష్కారాలకు కొత్త ఆలోచనలతో ఎజెండాలు రూపొందించుకోవడం, నవ భావాలతో పని చేసే రాజకీయ కార్యకర్తలు, నాయకులను సుశిక్షణతో తయారు చేసుకోవడం భారత్‌గా ఊహించుకున్న సమాజాన్ని పునఃసృష్టించుకోవడం లక్ష్యాలుగా కల విశాల దృక్పథంతో కూడిన ప్రయోజనకర రాజకీయాలు ఈనాడు మనకు అవసరం. అటువంటి రాజకీయ సంస్కృతిని ఆనాడు రాష్ట్ర సేవాదళ్ సృష్టించి, పెంపొందించింది.

# మాతృభూమి కోసం మరణం కన్నా ఎక్కువ గౌరవం ఇవ్వబడుతుంది

"ఈ హత్య నేనే చేశాను" "ఎందుకంటే....అతని మీద నాకు పగ. నేను అతనిని చంపేంత తప్పు చేసాడు. నా దేశ ప్రజల ఆత్మను భంగపరచాడు. అందుకనే వాడిని చంపేసాను. అందుకోసం 21 సం!! లు వేచి చూసాను. నేను ఈ పని చేసినందుకు సంతోషంగా ఉన్నాను. నేను మరణంకు భయపడలేదు. నేను నా దేశం కోసం మరణిస్తున్నాను. బ్రిటీష్ పాలనలో భారతదేశంలో ఆకలితో ఉన్న నా ప్రజలను చూశాను. ఈ విషయంలో నేను నిరసన వ్యక్తం చేశాను. అది నా బాధ్యత. నా మాతృభూమి కోసం మరణం కన్నా నాకు ఎక్కువ గౌరవం ఇవ్వబడుతుంది" ఇవి కోర్టులో ఉద్దం సింగ్ మాట్లాడిన మాటలు. భారదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగతసింగ్, ఉద్దం సింగ్ మాత్రమే ఇలా కోర్టు ముందు గర్వంగా ఒప్పుకుని, మరణాన్ని స్వాగతించి, విప్లవోద్యమానికి బీజాలు నాటి అమరులయ్యారు. నేడు దేశంలో ఎక్కువుగా గుర్తింపు పొంది, కీర్తించబడుతున్న సావర్కర్ లాంటివాళ్ళు కూడా ప్రాణాభిక్షకు బ్రిటిష్ వాళ్లకు ప్రాధేయపడగా, ఉద్దం సింగ్ %ు% భగత్ సింగ్ లు దేశం కోసం సంతోషంగా ప్రాణాలర్పించి, ప్రాణత్యాగానికి కూడా గర్వపడటం గమనించగలం. ఉద్దం సింగ్ జెనరల్ మైకెల్ ఓ డయ్యర్ను చంపడం వలన వెలుగులోకి వచ్చాడు. ఈ డయ్యరే జలియంవాలాబాగ్ హత్యాకాండకు సూత్రధారి. ఉద్దమ్ సింగ్ తన పేరును రాం మొహమ్మద్ సింగ్ ఆజాద్ గా, భారతదేశంలోని మతాలైన హిందూ, మహమ్మదీయ, సిక్కు మతాలకు ఏకత్వాన్ని ఆపాదిస్తూ మార్చుకున్నాడు. ఆరోజుల్లో దేశభక్తులు అందరూ ఎదో ఒక మతానికి పరిమితమై అదే జాతీయభావనగా చెప్పుకునేవారు. ఇతడి త్యాగానికీ, దేశభక్తికీ మెచ్చుకొని ఇతడిని షహీద్-ఎ-అజం (వీరులలో అగ్రుడు) గా వ్యవహరిస్తారు. 20వ శతాబ్దపు మొదట్లో భగత్ సింగ్, రాజ్?గురు, ఇంకా సుఖదేవ్తో పాటుగా ఉద్దమ్ సింగ్ ని కూడా తీవ్రవాద స్వాతంత్ర్య సేనానులుగా గుర్తింపు పొందారు. బ్రిటిష్ ప్రభుత్వం వీరిని ఆనాడే భారతదేశపు మొదటి మార్క్సిస్టులుగా పేర్కొనింది. 1940 మార్చి 13న జలియన్ వాలా బాగ్ సంఘటనకు ప్రతీకారంగా ఉద్దం సింగ్ లండన్ కాక్స్‌టన్ హాల్‌లో మైకేల్ ఓ డయ్యర్‌ని కాల్చి చంపి, లొంగిపోయాడు. ఒక అనాధగా పెరిగిన ఉద్దం దేశంపట్ల తనకున్న ప్రేమను, ప్రజల కోసం తన జీవితాన్ని అర్పించుటద్వారా వ్యక్తపరిచిన వీరుడు. అమెరికాలో గద్దర్ పార్టీలో సభ్యుడిగా, తర్వాత %ూా=ూా% (హిందూస్థాన్ సోషలిస్టిక్ రిపబ్లిక్ అస్సిసిపోషన్ లో క్రియాశీల వీరుడిగా ఉండి, జలియన్ వాలాబగ్ ఉదంతంలో బ్రిటిష్ కు వ్యతిరేకపోరాటంలో అరెస్ట్ అయ్యారు. తర్వాత జర్మనీ వెళ్లి అక్కడినుండి బ్రిటన్ వెళ్లి అక్కడ డయ్యర్ ను కాల్చి చంపి, నవ్వుతూ, ఠీవిగా లొంగిపోయారు. బ్రిటిష్ ప్రభుత్వం కోర్టులో అప్పజెప్పినప్పుడు దేశంకోసం చంపాను అని ప్రకటించి, దేశ ప్రజల్లో విప్లవ బీజాలు నాటిన వీరుడు. ఎటువంటి ప్రచారము, విగ్రహాలు నెలకొల్పబడని ఒక దళితుడు. ఉద్దమ్ సింగ్ పేరుతో ఉత్తరాఖండ్లో ఒక జిల్లా పేరు ఉండటం విశేషం. ఒకప్పుడు అనాథ .. ఒక దేశ భక్తుడు. దేశ భక్తులమని చెప్పుకునే మతోన్మాదుల గుంపులో ఒక అలజడి స్వప్నం.

**- శామ్యూల్ రాజ్**

# చైనా సామ్రాజ్య వాద దేశమే


చైనా సమాజం ఎలాంటి పార్లమెంట్ అసెంబ్లీ లాంటి చట్ట సభలు లేకుండా ప్రైవేట్ సైన్యాల కలిగి వున్న ఫ్యూడల్ రాజ్యం . విశాలమైన కొండలు గుట్టల అడవితో కూడుకొని వున్న దేశం. జపాన్ దురాక్రమణలో దేశంలో సగ బాగం వలస రాజ్యంగా వున్నది.మరికొంత భాగం బ్రిటన్ అమెరికా ఫ్రాన్స్ జర్మనీ సామ్రాజ్య వాద దేశాలకు పరోక్ష వలసగా వున్నది.

### చైనా విప్లవంలో మావో నాయకత్వం

సోషలిస్ట్ రష్యా సార్వత్రిక సాయుధ పంథాను యాంత్రికంగా పిడి వాదంతో అతివాద ఎత్తుగడలతో చైనా కమ్యునిస్ట్ పార్టీ అనుసరించిన విధానం పలితంగా వేలాది కమ్యునిస్ట్ సభ్యులు ప్రజలు వూచకోతకు గురై ఉద్యమం దెబ్బతిన్నది. చైనా లాంటి ఫ్యూడల్ రాజ్యంలో రష్యా సార్వత్రిక విప్లవ తిరుగుబాటు నమూనా నష్టంగా మారిన విషయం గమనించిన మావో చైనా సమాజాన్ని నిర్దిష్టంగా విశ్లేషించి నిర్దిష్ట విధానాల ఆధారంగా చైనా విప్లవం కోసం పలు సిద్ధాంత రచనలు చేసినాడు.ఇందులో ముఖ్యమైనవి చైనా అర్థ వలస అర్థ భూస్వామ్యం ,నూతన ప్రజాస్వామిక విప్లవం,దీర్ఘ కాలిక ప్రజా యుద్ధం. కామ్రేడ్ మావో ఇతర రచనలు తత్వశాస్త్ర వ్యాసాలు, చైనా విప్లవం, గెరిల్లా యుద్ధం, రైతాంగ పోరాటం, సోవియట్ యూనియన్ లో పెట్టుబడిదారీ విధానం పై విమర్శ, గ్రేట్ డిబేట్ సిద్ధాంత వ్యాసాలు, సోషలిస్టు నిర్మాణ సమస్యలు, ఐక్య సంఘటనపై వ్యాసాలు కలలు సారస్వతం ఎవరికోసం, ప్రజా పంథా ,వగైరా అనేక రచనలు చేశాడు. ఈ రచనల లో ఎక్కువ భాగం మావో రచనల పేరిట తెలుగు లో 10 సంపుటాలుగా తెలుగు లో వున్నాయి. కామ్రేడ్ మావో నాయకత్వంలో నూతన ప్రజాస్వామిక విప్లవం సిద్దాంతంతో దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా విప్లవ విజయ వంతం చేయడానికి నాయకత్వం వహించి నాడు.చైనా నూతన ప్రజాస్వామిక విప్లవం 1949 అక్టోబర్ లో విజయ వంతం అయింది. సామ్రాజ్యవాదంతో శాంతియుత పరివర్తన శాంతియుత సహా జీవనం, శాంతియుత పోటీ అంటూ రష్యన్ అధ్యక్షుడు కృచ్ఛేవ్ వర్గసామరస్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలను తీవ్ర గందరగోళానికి నెట్టినాయి. (భారతదేశంలో ఆనాడు సిపిఐ వర్గ సామరస్య సిద్ధాంతాలతో వర్గ పోరాటానికి తిలోదాకాలు ఇచ్చిన చరిత్ర కొనసాగుతున్నది.) ఈ నేపథ్యంలోనే రష్యా సోషల్ సామ్రాజ్యవాద విశ్లేషణలో బాగంగా గ్రేట్ డిబేట్ వ్యాసాలు కామ్రేడ్ మావో చేసిన రచనలకు గొప్ప ప్రాముఖ్యత ఉన్నది. చైనా1947 కు ముందు భారత దేశానికి కంటే చాలా వెనుక బడిన స్థితి . 1949 అక్టోబర్ చైనా విప్లవ విజయం తరువాత తమ కాళ్ళ పై తాము నిలబడే విధంగా చైనాను స్వతంత్రమైన దోపిడీ లేనట్టి నిరుద్యోగం లేనట్టి సోషలిస్ట్ రాజ్యం నిర్మాణానికి చైనా కమ్యునిస్ట్ పార్టీ నాయకుడిగా కామ్రేడ్ మావో మార్గదర్శకత్వం వహించినాడు.కామ్రేడ్ మావో అనారోగ్యంతో 1976 సెప్టెంబర్ 9 అమరుడు అయినాడు మావో మరణం తర్వాత చైనాలోకమ్యునిస్ట్ ముసుగులో పెట్టుబడి దారి వ్యవస్థ పునరుద్ధరించబడింది. నేడు చైనా బ్రిటన్ ఫ్రాన్స్ జర్మనీలను దాట వేసి అమెరికాతో పెట్టుబడి దారీ మార్కెట్ల కోసం పోటీ పడుతున్న సామ్రాజ్య వాద దేశమే తప్ప సోషలిస్ట్ దేశం కాదు. మావో గురించి అమెరికన్ రచయిత హెడ్గార్ స్నో మావో చాలా ఆసక్తిదాయకమైన క్లిష్టమైన మనిషి చైనా రైతుల్లో ఉండే నిరాడంబరత్వం సహజత్వం ఆయనలో ఉన్నాయి. ఆహ్లాదకరమైన హాస్యదృష్టి గ్రామీణ ప్రజలు నవ్వే తీరు పట్ల ప్రేమ ఆయనలో ఉన్నాయి తనను గురించి లోపాలను గురించి ప్రస్తావన విషయాలుగా వచ్చినప్పుడు ఆయన నవ్వు మరీ ఎక్కువగా ఉంటుంది అదొక చిన్న పిల్లవాడి తరహా నవ్వు అయితే అదెన్నడు తన ఆశయం పట్ల విశ్వాసాన్ని ఏ కొద్దిగా కూడా చలింప చేయలేనిది ఆయన నిర్మొహమాటంగా మాట్లాడతాడు నిర్మలంగా జీవిస్తాడు ఆయన మొరటు మనిషి లేదా సభ్యత తెలియని వాడని కొందరు భావించి ఉండవచ్చు. కానీ నటన లేని సహజత్వం పదునైన హాస్యం ప్రాపంచిక ధర్మం వీటికి సంబంధించిన విశిష్టమైన గుణాలన్నీ ఆయనలో కలిసి ఉన్నాయి. దేశీయమైన సూక్ష్మ బుద్ధి గల మనిషి చైనా పురాతన సాహిత్యంలో పరిపూర్ణమైన పండితుడు సమగ్రంగా సర్వగ్రహి అయిన చదువరి తత్వశాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేసే విద్యార్థి .మంచి వక్త . అసాధారణమైన కేంద్రీకరణ శక్తి ఉంది. వ్యక్తిగత అలవాట్లు అంటేను షోకు అంటేను నిర్లక్ష్యం. కానీ బాధ్యతకు సంబంధించిన వివరాలు వచ్చేటప్పటికి ఆశ్చర్యకరమైన అతి జాగ్రత్త తీసుకుంటాడు . గొప్పవాళ్లు అనుకునే లక్షణాలను మావో ప్రదర్శించడు. అవసరమని భావిస్తే నిర్దాక్షిణ్యంగా నిర్ణయాలు తీసుకునే శక్తి ఆయనకు ఉంది .ఆయనకు కోపం సాధారణంగా ఎప్పుడు రాదు కొన్ని సందర్భాల్లో పట్టరాని కోపంతో ఉద్విగ్నుడై మాట పాషాణం లాగాను అతినిశితంగాను దానికదే సాటిగాను ఉంటుంది మావో యుద్ధ కాలంలో విలాస వస్తువులు అంటే దోమతెర మాత్రమే. కమ్యూనిస్టు పార్టీకి నాయకుడుగా ఉండి సాధారణ సైనికులాగనే తన తిండి సభ్యుల మధ్యనే కూర్చొని తినేవాడు సభ్యుల లాగానే పాటలు పాడుతూ నృత్యం చేసేవాడు.

### కామ్రేడ్ మావో జీవితం

కామ్రేడ్ మావో 1893 డిసెంబర్ 26



హునాను రాష్ట్రంలోని షావుపాన్ గ్రామంలో ఉన్నత మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించాడు విద్యార్థి దశలో మార్క్సిజము లెనినిజం అధ్యయనం చేశాడు 1921 కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కాంగ్రెస్ నుండి 1976 వరకు సి పి సి ప్రజా సైన్యానికి ప్రజా సంఘాలకు ప్రభుత్వానికి సంబంధించిన వివిధ నాయకత్వ బాధ్యతలు నిర్వహించినాడు 19 35 - 19 76 మధ్య సి పి సి చైర్మన్ గా ఉన్నాడు. 1976 సెప్టెంబర్ 9న మావో తన 83వ సంవత్సరములో అమరుడైనాడు. కామ్రేడ్ మావో మార్క్సిజాన్ని చైనా ఆర్థిక రాజకీయ సాంస్కృతిక భౌగోళిక పరిస్థితులకు తగిన విధంగా కమ్యూనిస్టు పార్టీ విధానాలను రూపొందించినాడు . చైనా నిర్దిష్ట పరిస్థితులకు తగని విధానాలు చేసిన నష్టం నుండి తీవ్రమైన గుణపాటాలు తీశాడు. దాని ఫలితమే చైనాలో విప్లవ విజయం. దేశీయంగా అంతర్జాతీయంగా కమ్యూనిస్టు పార్టీలలోనే కొనసాగిన మితవాద అతివాద అవకాశవాదాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన సైద్ధాంతిక పోరాటాన్ని కొనసాగించడంలో మావో ప్రధాన పాత్ర పోషించినాడు. విప్లవ విజయం పొందిన దేశాల గురించి విప్లవ నాయకుల గురించి గుర్తు చేసుకోవడం వారి అనుభవాలను వారి స్ఫూర్తిని పొందడము ఒక రిఫరెన్స్ మాత్రమే. గుడ్డిగా అనుకరించడానికి కాదు. మార్క్సిజమే ప్రపంచంలోని అన్ని దేశాలకు మార్గదర్శకత్వం వహిస్తుంది.

**- జంపన్న (మార్క్సిస్ట్ లెనినిస్ట్ రచయిత)**

**(డిసెంబర్ 26కామ్రేడ్ మావో జయంతి సందర్భంగా )**

# రూ.10వేల కోట్లు వచ్చినయ్!

హైదరాబాద్, డిసెంబరు 26: తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ)కు ఐసీఐసీఐ బ్యాంకు రూ.10వేల కోట్ల అప్పును మంజూరు చేసింది. ఈ మేరకు రుణం తాలూకు సొమ్ము ఇటీవలే టీజీఐఐసీ బ్యాంకు ఖాతాలో పడినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. టీజీఐఐసీ నుంచి ఈ నిధులు ప్రభుత్వానికి బదిలీ అయ్యాక.. సంక్షేమ పథకాలకు ఉపయోగించుకోనుంది. ముఖ్యంగా రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12వేల భృతి పథకాలకు వినియోగించవచ్చని తెలుస్తోంది. వడ్డీతో కలిపి మొత్తం రుణాన్ని సొంతంగా చెల్లిస్తానన్న షరతుతో టీజీఐఐసీ ఈ రుణాన్ని తీసుకుంది. ఇందుకోసం 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం బదిలీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి టీజీఐఐసీకి బదిలీ చేస్తూ జూన్ 26న జీవో 54ను జారీ చేసింది. కోకాపేట పరిసర గ్రామాల్లో నిర్వహించిన వేలం పాటలో పలికిన ధరలను పరిగణనలోకి తీసుకుని ఎకరాకు రూ.75 కోట్లుగా రేటును నిర్ణయించింది. ఈ భూమిని ఐటీ పరిశ్రమలు, ఇతర అవసరాల కోసం వినియోగించాలని తెలిపింది. ఈ క్రమంలోనే భూమిని బ్యాంకుల వద్ద తనఖా పెట్టి రూ.10వేల కోట్ల రుణాన్ని తీసుకునేందుకు టీజీఐఐసీ.. బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కరూర్ వైశ్యా బ్యాంకు, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంకులురుణాలు ఇవ్వడానికి ముందుకొచ్చాయి. ఐసీఐసీఐ బ్యాంకు వార్షిక వడ్డీ(9.6 శాతం) తక్కువగా ఉండడంతో ఆ బ్యాంకు నుంచి రుణం తీసుకోవడానికి టీజీఐఐసీ సిద్ధమైంది. ఈ మేరకు బ్యాంకుతో ఒప్పందం కూడా పూర్తయింది. దీని ప్రకారం నెలాఖరులోగా అప్పు అందాల్సి ఉంది. అన్నట్లుగానే... ఐసీఐసీఐ నుంచి టీజీఐఐసీకి రుణం సొమ్ము అందింది. ప్రస్తుతం తీసుకున్న రూ.10వేల కోట్ల అప్పును తిరిగి టీజీఐఐసీ సొంతంగా చెల్లిస్తుందని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. ప్రభుత్వం గచ్చిబౌలిలోని 400ఎకరాల భూమిని టీజీఐఐసీకి కేటాయించింది. ఎకరాకు రూ.75కోట్ల చొప్పున మొత్తం రూ.30వేల కోట్ల విలువైన భూముల్ని బదిలీ చేసింది. అంటే ప్రభుత్వం ఒక రకంగా ఆ భూమిని టీజీఐఐసీకి అమ్మేసినట్లే. దానికి సంబంధించిన మొత్తాన్ని చెల్లించే ప్రక్రియలో భాగంగా టీజీఐఐసీ రూ.10వేల కోట్ల రుణాన్ని తీసుకుంది. ఈ మొత్తాన్ని కొన్ని రోజుల్లోనే ప్రభుత్వానికి బదిలీ చేయనుంది. అయితే, ప్రభుత్వమే ఈ భూమిని నేరుగా కూడా తాకట్టు పెట్టి రుణం తీసుకునే అవకాశం ఉన్నా.. అలా చేస్తే ఆ రుణం కూడా ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలోకి వస్తుంది. అదేజరిగితే.. ఇతరమార్గాల నుంచి ప్రభుత్వం తీసుకునే రుణాలు తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఆ భూములను టీజీఐఐసీకి బదలాయించి, ఆ సంస్థ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

తెలంగాణ సేన



# నిబంధనల రైతు భరోసా!

-మొదటిపేజీ తరువాయి

యూనిట్‌గా తీసుకొని గరిష్టంగా ఏడెకరాల వరకే రైతుబంధు పరిమితం చేసి.. అంతవరకే రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ప్రభుత్వం ప్రణాళికలను సైతం సిద్ధం చేస్తోంది. రైతుబంధు పథకం కింద ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేల చొప్పున సాగుకు పెట్టుబడి సాయం అందిస్తుంది. రెండు పంటలకు కలిపి.. ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10,000 పెట్టుబడిగా ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని రైతులకు చెక్కుల రూపంలో ఇస్తున్నారు.

**తొలుత ఈ పథకం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అంటే.. ఈ పథకం ప్రారంభం సమయంలో.. 2018-19 సంవత్సరంలో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రెండు పంటల కోసం రెండు విడతల్లో ప్రతి రైతుకు రూ.8 వేల చొప్పున ప్రభుత్వం అందజేసింది. అయితే 2019-20 ఆర్థిక సంవత్సరం నాటి నుంచి ఈ పంట పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేలకు పెంచిన విషయం విధితమే.

**రేవంత్ అధికారంలోకి వచ్చిన అనంతరం..**

రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది కొలువు తీరింది. ఈ క్రమంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చింది. అలాగే ఈ పథకంలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా.. అర్హులైన రైతులకు మాత్రమే ఈ పథకం ద్వారా సాయం అందించాలనే లక్ష్యంతో.. సాగు భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను జిల్లా అధికారుల నుంచి సేకరించాలని ఆదేశించింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకంలో నగదును .. పొడిగింపు భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రోడ్ల రూపంలో



దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

**వారికి ఈ పథకం వర్తించదు..**

ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం సాగు భూములకు మాత్రమే వర్తింప చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో బీడు భూములు, కొండ ప్రాంతాలు, ఫామ్ హౌస్‌లు ఈ పథకానికి అనర్హమని ప్రకటించింది. ఇక సాగు భూములు కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ ఇన్ఫర్మేషన్ వినియోగంపై సైతం ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సర్వే నెంబర్ల ఆధారంగా భూమి హక్కు దారుల వివరాలను గుర్తిస్తోంది. దాంతో ప్రస్తుత డేటా ప్రకారం.. రాష్ట్రంలోని 13 శాతం రైతుల వద్దే 10 ఎకారలకు పైగా భూములున్నట్లు గుర్తించింది. 10 ఎకరాల పరిమితి వరకు రైతు భరోసా పథకం లబ్ధిపై అందించాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం గతంలో చర్చించింది. కానీ 7 ఏకరాలు వరకు ఉన్న రైతులకు ఈ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.

**డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో..**

రైతులకు ప్రతి ఏటా రెండు విడతలుగా రూ.7500 సాయం అందించడానికి సంక్రాంతి నాటికి ఈ పథకం ప్రారంభించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని అమలుకు సంబంధించి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం విధితమే.

# తెలంగాణలో తగ్గిపోతున్న అడవుల విస్తీర్ణం

-మొదటిపేజీ తరువాయి

నేషనల్ పార్క్ వంటి రక్షిత ప్రాంతాలకు వెలుపల ఉన్న మిగిలిన అడవులు చాలా చిన్న చెట్లతోనే కనిపిస్తున్నట్లు రిపోర్ట్ తెలిపింది. పాత అడవులు క్రమంగా కనుమరుగవుతున్న విషయాన్ని రిపోర్ట్ స్పష్టంగా ప్రస్తావించింది. అంతే కాదు తెలంగాణలోని 13,480 చదరపు కిలోమీటర్ల రేంజ్ లోని రిజర్వ్ ఫారెస్ట్‌లలో చెట్ల బెరడును తీసేసి, చెట్టు మొదలులో లోపలికి కోత పెట్టి.. దాన్ని డెడ్ వుడ్ గా మార్చే ప్రక్రియ పెరుగుతోందని రిపోర్ట్ గుర్తించింది. దీంతో అలా డెడ్ వుడ్ ను అక్రమంగా అడవి నుంచి తరలించే పని కూడా జోరుగా జరుగుతోంది. తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100.42 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గింది. ఇదే నిజం అంటోంది కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ. సో ఈ లెక్కలు చూస్తే తెలంగాణ కింది నుంచి మూడో స్థానంలో నిలిచింది. అంటే అటవీ విస్తీర్ణం తగ్గడంలో టాప్ త్రీలో ఉందన్న మాట.2021లో 21,279 చదరపు కిలోమీటర్లు ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం 2023 నాటికి 21,179కు తగ్గింది. ఈ తరుగుదలలో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తర్వాతి స్థానంలో తెలంగాణ నిలిచింది. ఓవరాల్ గా 13 జిల్లాల్లో అటవీవిస్తీర్ణం తగ్గింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 115.50 చదరపు కిలోమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95.55, నిర్మల్ జిల్లాలో 45.37 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం తగ్గింది. అయితే జగిత్యాల జిల్లాలో 54.70 చదరపు కిలోమీటర్లు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 50.33, మంచిర్యాల జిల్లాలో 34.96 చదరపు కిలోమీటర్లు మేర పరిధి పెరిగింది. అయితే అక్కడన్నీ యంగ్ ట్రీస్ మాత్రమే ఉన్నాయి.ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, అలాగే ఫీల్డ్ సర్వేల ద్వారా ఈ అటవీ విస్తీర్ణాలను లెక్కిస్తుంటుంది. రాష్ట్ర మొత్తం భూభాగంలో అటవీ విస్తీర్ణం 22.03% గా నమోదైంది. జాతీయ సగటు 25.17 శాతంతో పోలిస్తే ఇది తక్కువే. అటు అటవీ అగ్నిప్రమాదాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో నిలిచింది. 2023 నవంబర్ నుంచి 2024 జూన్ మధ్యలో రాష్ట్రంలో 13,479 కార్చిచ్చులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎనిమిది, ములుగు తొమ్మిదో స్థానంలో నిలిచాయి. భద్రాద్రి జిల్లాలో 2,600, ములుగు జిల్లాలో 2,597 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి.ఫారెస్ట్‌లలో 3,308 చదరపు కిలోమీటర్లలో 10 సెంటీమీటర్ల కంటే తక్కువ మందం ఉన్న చెట్లు ఉన్నాయని, 8,608 చదరపు కిలోమీటర్లలో 20 సెంటీమీటర్ల వ్యాసం కలిగిన కొంచెం పెద్ద చెట్లు ఉన్నాయని, 3,048 చదరపు కిలోమీటర్లలో 30 సెంటీమీటర్ల వరకు వ్యాసం కలిగిన చెట్లు ఉన్నాయని ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ పేర్కొంది. ఈ అడవుల్లో 454 చదరపు కిలోమీటర్లు మాత్రమే 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువ మందం కలిగిన చెట్లున్నాయి. సో ఈ లెక్కలు చూస్తే చాలు తెలంగాణలో అడవులు ఏ రేంజ్ లో తగ్గిపోతున్నాయో చెప్పడానికి.తెలంగాణలో అడవుల నష్టానికి ప్రకృతి విపత్తులు, కార్చిచ్చుల కారణం చాలా తక్కువే. అక్రమంగా నరికేయడంతోనే ఎక్కువ నష్టం జరుగుతోందన్నది క్లారిటీ వస్తోంది. చాలా వరకు ప్రాంతాల్లో చెట్లు నేలమట్టమైనట్లు రిపోర్ట్ చెబుతోంది. కొమ్మలు కొట్టేయడం, చెట్ల మొదళ్లలో గాట్లు పెట్టడం, ఇవన్నీ ఉన్నాయి. యూకలిప్టస్ తోటలను నరికివేయడం, అటవీ నివాసితులకు భూ కేటాయింపులను సులభతరం చేసిన ఖీఈఖీ చట్టం అమలుతో అటవీ విస్తీర్ణం తగ్గిందన్న వాదనను అటవీ అధికారులు వినిపిస్తున్నారు. సరే ఇవన్నీ ఒక లెక్క. ఓవరాల్ గా చూస్తే మరో సమస్య ప్రధానంగా కనిపిస్తోంది. పునరుత్పత్తి సరిగా లేకపోవడం సమస్యలను పెంచింది. అంటే అటవీ విస్తీర్ణాన్ని పెంచడం కోసం గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యలు పెద్దగా వర్కవుట్ కాలేదన్నది తాజా రిపోర్ట్ చూస్తే అర్థమవుతోంది.. 2015-16లో బడ్జెట్ లో హరితహారానికి 193 కోట్లు కేటాయిస్తే, 132 కోట్లు రిలీజ్ చేశారు. అందులో 130 కోట్లు ఖర్చు చేశారు.2016-17లో 155 కోట్లు బ డ్జెట్ లో పెడితే, 155 కోట్లు రిలీజ్ చేయగా, 149 కోట్లు ఖర్చు చేశారు. మొదట్లో కొంత వరకు కరెక్ట్ గా డీల్ చేసినా రాను రాను కథ మార్చేశారు. 2021-22లో 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 77 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారు. అందులోనూ 52 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇక 2022-23 చూస్తే 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 73 కోట్లు రిలీజ్ చేశారు. 49 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. సో లెక్కలు సరిగా లేవు. హరితహారం పనులూ అలాగే ఉన్నాయి. అందుకే తెలంగాణ అడవులకు ఈ గతి పట్టిందన్న విమర్శలు పెరుగుతున్నాయి.హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం అభాసుపాలైంది. ప్రతి ఏటా లక్షల మొక్కలు నాటుతున్నట్లు కాగితాలపై చూపించి.. వాటిల్లో ఎన్ని మొక్కలు బతికున్నాయనే వివరాలు మాత్రం పక్కాగా చెప్పలేకపోయారు. ఏటా ఇదే జరిగింది. 9 సీజన్లుగా చేపట్టిన ఈ ప్రోగ్రామ్ ను సీరియస్ గా తీసుకోలేకపోయారు. గతేడాది కేసీఆర్ ప్రభుత్వం 6.37 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. నర్సరీల్లో మొక్కల పెంపకంతో పాటు, అవసరమైన స్థలాలు గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. కానీ ఏం లాభం? తెలంగాణ గ్రీన్ కవర్ చాలా దారుణంగా దెబ్బతిన్నది.2015 నుంచి 2022 వరకు నిర్వహించిన 8 విడతల హరితహారం కార్యక్రమాల్లో సుమారు 236.54 కోట్ల మొక్కలు నాటినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం సుమారు 6 వేల కోట్ల దాకా ఖర్చు చేసింది. ఏటికేడు హరితహారం యాక్షన్ ప్లాన్ లో నాటి ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చినా సీరియస్ నెస్ లేక వర్కవుట్ కాలేదంటున్నారు. ఆరో విడతలో మియావాకీ పద్ధతిని ఫాలో అయ్యారు. అప్పటికే రాష్ట్రంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల కొరత తీవ్రంగా ఉండడంతో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటాలనే ఉద్దేశంతో జపాన్ పద్ధతిని తీసుకొచ్చారు. స్వదేశీ చెట్ల ద్వారా దేశీయ అడవులను పునర్నిర్మించాలనుకున్నారు.కానీ మియావాకీ పద్ధతి అన్ని జిల్లాలో సక్సెస్ కాలేకపోయింది. ఆ తర్వాత ఉపాధి హామీ స్కీం కింద ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలనే టార్గెట్ పెట్టింది. కానీ, గ్రామాల్లో, పట్టణాల్లో స్థలాలు లేకపోవడంతో ఎక్కడో ఊరికి దూరంగా రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడవి కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. బృహత్ ప్రకృతి వనాల లక్ష్యాన్ని కూడా పూర్తి స్థాయిలో సాధించలేకపోయారు. హరితహారం కొనసాగించాలనే పట్టుదలతో జాతీయ, రాష్ట్ర హైవేల పక్కన, రూరల్ ఏరియా రోడ్ల పక్కన స్థలాలు, ఇరిగేషన్ ల్యాండ్స్ లోనూ నాటారు. మొక్కలు నాటినప్పుడు ఉన్న శ్రద్ధ అవి పెరిగి పెద్దవి అవడంలో తీసుకోకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో చాలా వరకు మొక్కలు చనిపోయాయి. కోతుల ఆహార వనాల పేరుతో ఒకే చోట పెద్ద ఎత్తున నాటిన పండ్ల మొక్కల జాడ కూడా ఇప్పుడు లేదు. అన్ని ల్యాండ్స్ లో మొక్కలు నాటేశామని కొత్త జాగాలు లేవని అధికారులు చెబుతూ వచ్చారు. మొక్కలు నాటేందుకూ జాగా లేకపోతే తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఎందుకు తగ్గినట్లు.. అన్నది హాట్ టాపిక్ గా మారింది.తెలంగాణలో అడవులకు ఈ పరిస్థితి రావడానికి కారణం గత కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధి చూపకపోవడమే. గత ప్రభుత్వం మొక్కల పర్యవేక్షణకు అవసరమైన నిధులు సకాలంలో ఇవ్వలేకపోవడం వల్లే చాలా వరకు చనిపోయాయని, దాంతో నాటినే చోటే మళ్లీ మొక్కలు నాటాల్సి వచ్చిందన్న వాదనలు గతంలోనే వినిపించాయి. ఎందుకంటే 9 విడతల్లో కలిపి ఖర్చు చేసింది 727 కోట్లుగానే ఉన్నట్లు ఆర్టీఐ ద్వారా రిప్లై వచ్చింది. బడ్జెట్ కేటాయింపులు, రిలీజ్ చేసిన నిధులు పక్కన పెడితే హరితహారానికి ఖర్చు చేసిందే అసలైన లెక్క. ఆ ఖర్చులోనే మొక్కలు కొనడం, నర్సరీల్లో పెంచడం, నాటడం వరకే. ఆ తర్వాత వాటి ఆలనా పాలనా చూసేదెవరు? మరి ఈ లెక్కన హరితహారం ఫెయిల్ అవడంతోనే ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023లో అటవీ విస్తీర్ణం తగ్గిన రాష్ట్రాల్లో టాప్ త్రీలో తెలంగాణ ఉన్న పరిస్థితి.

# ఆసరా పెంపు ఎప్పుడూ...

**హైదరాబాద్ :** ఆ అవ్వ అడుగుతంది.. పింఛన్ పెంపు ఇంకెప్పుడని. మూడు చక్రాల అన్న ధీనంగా చూస్తున్నడు.. నెలానెలా వచ్చే 'ఆసరా' పెంపు కోసం. బీడీలు చుట్టే సోదరి నిరీక్షిస్తోంది.. హస్తం పార్టీ హామీ నెరవేరేదెప్పుడో అని.. ఇక నిరుపేద బతుకులు గూడు కోసం ఏడాదిగా నిరీక్షిస్తున్నారు. వీళ్లే కాదు.. రూ.2,500 నగదు తమకెప్పుడిస్తరని ఆడపడుచులు ఊరూరా ఎదురుచూస్తున్నారు. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం పడిగాపులు కాస్తున్న వారే..కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. ఎన్నికల ముందు ఆ పార్టీ ఊరూరా ప్రచారం చేపట్టింది. అధిష్టానంను రప్పించి హామీలను గుప్పించింది. స్వయంగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఆరు గ్యారెంటీలకు తమ హామీ అంటూ అభయం అందించారు. పవర్‌లోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత అందిస్తామన్నారు. రాష్ట్ర నేతలు సైతం ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తో, హస్తం పార్టీ ఇస్తున్న హామీలను నమ్మో జనం మూడు రంగులకు జై కొట్టారు. రేవంత్ సర్కారు కొలువు తీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. మిగతా హామీలు కూడా త్వరగానే నెరవేరుతాయని అంతా భావించారు. అయితే ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ వంటివి మాత్రమే అమల్లోకి వచ్చాయి. మెజార్టీ లబ్ధిదారులు ఉండే ఆసరా పింఛన్ పెంపు, నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్థిక సాయం వంటివి ఇంకా షురూ కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రస్తుతం నడుస్తోంది. అయితే సొంత జాగా ఉన్న వారికే తొలిప్రాధాన్యం అంటూ సర్కారు పేర్కొంటున్న నేపథ్యంలో స్థలం లేని నిరుపేదలకు నిరీక్షణే మిగలనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నదాతలు చాలా మంది రుణమాఫీ కాక సర్కారుపై విమర్శలు గుప్పిస్తుండగా.. రైతు భరోసా ఇంకెప్పుడో అంటూ మిగతా వారు నిట్టూరుస్తున్నారు. ఇక సర్కారు నుంచి వినిపించే మాట మరో రకంగా ఉంది. ఆరు..నూరైనా అన్ని హామీలు నెరవేనుస్తామంటోంది. తమది 'గరీబీ హఠావో నినాదం' ఇచ్చిన పార్టీ అని చెబుతోంది. సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్లు అంటూ పేర్కొంటోంది. గత సర్కారు చేసిన ఆరు లక్షల కోట్ల అప్పుల వల్లే ఆలస్యమవుతోంది అంటోంది. నిండుకున్న ఖాజానా నిత్యం కనిపిస్తున్నా అప్పులకు వడ్డీలు కడుతూనే ఒక్కో హామీని ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని స్పష్టం చేస్తోంది. ఈ 'ఇందిరమ్మ రాజ్యం'లో ప్రతీ నిరుపేద మొములో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యమంటోంది. అయితే ఓ వైపు అప్పులు.. మరో వైపు హామీలు..

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేత



-మొదటిపేజీ తరువాయి

కాగా.. జీవో నెంబర్ 29తో పాటు పలు రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గ్రూప్ - 1 అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హైకోర్టులో తమ పిటిషన్లపై విచారణ జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థులు కోరారు. పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అభ్యర్థులు చివరి నిమిషంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఆఖరి నిమిషంలో పరీక్షలను వాయిదా వేయలేమని సుప్రీం కూడా తేల్చిచెప్పింది. హైకోర్టులో దీనిపై తేల్చుకోవాలని సూచించింది. ఆ తరువాత రేవంత్ సర్కార్ గ్రూప్-1 పరీక్షలను యదాదథంగా నిర్వహించింది. హైకోర్టులో గ్రూప్ - 1 అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది. హైకోర్టులోనూ అభ్యర్థులకు చుక్కెదురే అయ్యింది. పరీక్ష ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పుతో గ్రూప్ -1 ఫలితాలకు ఆటంకం తొలగినట్లైంది.


ఇదిలా ఉండగా... ముందుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేయాలంటూ అభ్యర్థులు హైకోర్టు సింగిల్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టివేసింది. దీంతో రెండు రోజులకే సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను డివిజన్ బెంచ్ కూడా కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించింది. దీంతో గ్రూప్ -1 పరీక్షలకు అడ్డంకులు తొలగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం పరీక్షలను నిర్వహించింది. ఈఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 పరీక్షల ఫలితాలను ఆపాలంటూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా వారికి నిరాశే ఎదురైంది. అభ్యర్థులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను ఈరోజు హైకోర్టు కొట్టివేసింది.

## రేవంత్ దూకుడు ఎందుకో?

-మొదటిపేజీ తరువాయి

కనిపిస్తున్నాయి.... ఎందుకంటే చంద్రబాబు నాయుడు ప్రత్యర్థిని అరెస్ట్ చేయాలంటే ఎంతో ఆలోచిస్తారు. అన్ని రకాలుగా రాజకీయంగా అంచనాలు వేసుకుంటారు. ఓటు బ్యాంకు ఉన్న వారు, సామాజికవర్గం కోణంలోనూ చూసి ఆయన ఆచి తూచి ప్రతి అడుగు వేస్తారు. ఏపీలో వైసీపీ నేతలపై కేసులు నమోదు కావడం లేదని, జగన్ ను ఇంకాఅరెస్ట్ చేయలేదెందుకని అక్కడ టీడీపీ క్యాడర్ సోషల్ మీడియాలో చంద్రబాబును ప్రశ్నిస్తుంది. అయినా చంద్రబాబు తొణకరు. బెణకరు. చట్ట ప్రకారమే చర్యలు ఉంటాయని, తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరికలు మాత్రం జారీ చేస్తుంటారు. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటుతున్నా అక్కడచిన్న స్థాయి నేతలు తప్పు పెద్దగా వైసీపీ నేతలు ఎవరూ అరెస్ట్ కాలేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ, జగన్ వంటి వారి విషయాల్లో మెతక వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శలు సొంత పార్టీ నుంచి వినపడుతున్నా పెద్దగా పట్టించుకోరు చంద్రబాబు. కూల్ గా పనికానిచ్చేస్తారు.కానీ రేవంత్ రెడ్డి తెలంగాణాలో మాత్రం దూకుడుగా వెళుతున్నారన్న టాక్ వినపడుతుంది. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా టాలీవుడ్ హీరోలను అరెస్ట్ చేయడంతో పాటు ప్రత్యర్థి పార్టీలపై కేసులను నమోదు చేయడంలో కూడా రేవంత్ రెడ్డి ముందుంటున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ ఎపిసోడ్ నడుస్తుంది. ఇంకా కొనసాగుతూనే ఉంది. దీంతో ఒక సామాజికవర్గంతో పాటు టాలీవుడ్ లో ప్రధానమైన వారంతా రేవంత్ రెడ్డికి వ్యతిరేకమయ్యే అవకాశముంది. ఇదే సమయంలో ఫార్ములా ఈ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేశారు. దీంతో కేటీఆర్ పై సానుభూతి వచ్చే అవకాశముందని చెబుతున్నారు. ఈ రెండు అంశాలు కీలకమైనవి.. సున్నితమైనవని.. జాగ్రత్తగా డీల్ చేసి తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయాల్సిన రేవంత్ రెడ్డి స్పీడ్ గా వెళ్లి ప్రత్యర్థులకు అవకాశాన్ని అప్పగిస్తున్నారన్న వ్యాఖ్యలు కూడా గాంధీ భవన్ లో వినిపిస్తున్నాయి. మొత్తం మీద తన గురువు చంద్రబాబు పొలిటికల్ స్కూల్ నుంచి మాత్రం రేవంత్ రెడ్డి వచ్చినట్లు కనిపించడం లేదు. స్కూల్ ఒక్కటే అయినా సిలబస్ మాత్రం వేరుగానే ఉంది.

## సీసీ కెమెరాల మధ్యే ఇంటర్ ప్రాక్టికల్స్



**హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. అయితే ఈసారి ఇంటర్ ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్ బోర్డు పోర్టల్‌లో నమోదుచేసేటప్పుడు మాత్రమే సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేది. కానీ ఈసారి ప్రాక్టికల్స్ నిర్వహించే సుమారు 900 ల్యాబ్‌లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు.రాష్ట్రంలో చాలా ప్రైవేటు, కార్పొరేటు కాలేజీలు ప్రాక్టికల్స్ చేయించకుండానే అధిక శాతం మంది విద్యార్థులకు పూర్తి మార్కులు ఇస్తున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అధికారులను ప్రలోభపెట్టి మచ్చిక చేసుకుంటున్నారనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సీసీ కెమెరాల నీడలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.అలాగే ఇంటర్ పరీక్షల నిర్వహణలో కూడా పలుమార్పులు చేయనున్నారు. ఈసారి కొత్తగా ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్‌తోపాటు సీరియల్ నంబరును సైతం ముద్రించనున్నారు. ఒకవేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైతే ఆ సీరియల్ నంబరు ఆధారంగా వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైందో గుర్తించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌లో వివరాలు పొందుపరచనున్నారు. అలాగే ప్రశ్నపత్రాలు తడవకుండా ఈసారి బండిళ్లను లోడెన్సిటీ పాలీఇథలిన్ (ఎల్‌డీపీఈ) బ్యాగుల్లో పంపించనున్నారు. ఒకవేళ వాటిని మధ్యలో విప్పితే మళ్లీ అతకవు. దీంతో లీకైనట్లు గుర్తించవచ్చు. గతంలో ఇంటర్ హాల్‌టికెట్లను వారం, పది రోజులు ముందుగా విడుదల చేసేవారు. ఈసారి 4 వారాల ముందుగా జారీ చేయనున్నారు. అంటే ఫిబ్రవరి తొలి వారంలోనే హాల్‌టికెట్లు జారీ చేసే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యార్థుల మొబైల్ నంబర్లుకు మెజేస్ కూడా అందుతుంది. అందుకు విద్యార్థుల నుంచి రెండేసి ఫోన్ నంబర్లు తీసుకొని, రెండింటికీ మెసేజ్‌లు పంపనున్నారు. ఏదైనా సమస్య వస్తే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు వీలుగా హాల్‌టికెట్లపై హైదరాబాద్ ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్‌తోపాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాధికారు (డీఐఈఓ)ల మొబైల్ నంబర్లు పంపించనున్నారు

# ఆ కార్లపై నమ్మలేని ఆఫర్లు..

## ఆ మోడల్‌కు మాత్రమే ప్రత్యేక తగ్గింపులు




సొంత కారు అనేది ప్రతి మధ్య తరగతి కుటుంబాల కలగా ఉంటుంది. ప్రస్తుతం డిసెంబర్ నెలాఖరున మనం ఉన్నాం. ఈ నేపథ్యంలో కొత్త ఏడాది కొత్త మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్‌తో కార్లను అమ్మకాలు జోరుగా ఉంటాయి. అయితే కంపెనీలు ఓల్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్‌తో ఉండే కార్లపై ఆఫర్లు ఇస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ బసాల్ట్ సిట్రోయెన్ సీ-3 కారుపై ఇలాంటి ఆఫర్‌నే ప్రకటించింది. ఆ కార్లపై నమ్మలేని ఆఫర్లు.. ఆ మోడల్‌కు మాత్రమే ప్రత్యేక తగ్గింపులు. సిట్రోయెన్ కంపెనీ 2023, 2024 మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్ల స్టాక్లను క్లియర్ చేయడానికి ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ బసాల్ట్, ఎయిర్స్, సీ-3 మోడళ్లపై భారీ ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్రయోజనాలు డిసెంబర్ 31, 2024 లోపు కార్లు కొన్న వారికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. బసాల్ట్ కూపే ప్రస్తుతం రూ. 80,000 వరకు ప్రయోజనాలతో అందుబాటులో ఉంది. మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్ 2024 మోడల్స్ పరిమిత స్టాకుకు మాత్రమే ఈ తగ్గింపు వర్తిస్తుంది. ఎంట్రీ-లెవల్ సీ-3కు రూ. 1 లక్ష వరకు ప్రయోజనాలతో అందిస్తున్నారు. ఈ ప్రయోజనాలు మాన్యుఫ్యాక్చరింగ్ ఇయర్ 2023 వాహన స్టాక్ కు వర్తిస్తాయి. సిట్రోయెన్ బసాల్ట్, ఎస్‌యూవీ కూపే, భారతదేశంలో రూ. 7.99 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తోంది. దీని టాప్-స్పెక్ మోడల్ ధర రూ. 13.95 లక్షలు. సిట్రోయన్ అనేది ఫ్రెంచ్ కార్మాకర్ నుంచి ఎంట్రీ-లెవల్ మోడల్. దీని బేస్ ధర రూ. 6.16 లక్షలుగా ఉంటే దీని టాప్- స్పెక్ ట్రిమ్ ధర రూ. 10.26 లక్షలుగా ఉంటుంది. అలాగే ఎయిర్ క్రాస్ కాంపాక్ట్ ఎస్‌యూవీ ధరలు రూ. 8.49 లక్షలు నుంచి రూ. 14.54 లక్షల వరకు ఉంటుంది.

# రూపాయి పతనం..

## అధిక ధరలకు ఆజ్యం



విశ్వగురుగా చెప్పుకొంటున్న ప్రధాని నరేంద్ర మోడీ హయంలో ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ రికార్డ్ పతనాన్ని చవి చూస్తోంది. చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరిపై ప్రత్యక్షంగా.. పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. వరుస పతనంతో రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శనను కనబర్చుతోంది. గడిచిన ఐదేళ్లలో ఈ కరెన్సీ 20 శాతం పైగా పడిపోయింది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత ఆర్థిక విధానాలతో దేశంలో ఇప్పటికే అధిక ధరలు బెంబేలెత్తిస్తున్న తరుణంలో కరెన్సీ క్షీణత ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోయనుందని హెచ్చరిస్తున్నారు. హెచ్చు ధరలతో ప్రజల ఆదాయం పడిపోనుంది. వస్తువులకు డిమాండ్ తగ్గి, అంతిమంగా ఇది తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారి తీయనుంది. డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని దీంతో డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువను మరింత బలహీనపరుస్తుందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరిలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో మళ్లీ సుంకాల యుద్ధం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగానే వినపడుతున్నాయి. ఫలితంగా ముందు జాగ్రత్తగా డాలర్ల కొనుగోళ్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడుతున్నారు. దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు రూపాయి పరిస్థితుల్ని మరింత దిగజార్చుతున్నాయి. ట్రంప్ గెలుపొందినప్పటి నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో గడిచిన మూడు నెలల్లోనే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు 50 బిలియన్ డాలర్లు తరిగిపోయాయి. దేశీయ కరెన్సీ వరుస పతనం వల్ల ముఖ్యంగా దిగుమతి ఉత్పత్తులు భారంగా మారనున్నాయి. విదేశీ విద్య, అంతర్జాతీయ ప్రయాణాలు. వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, చమురు, బంగారం, వంటనూనెలు, పప్పు దినుసులు తదితరాల ధరలు మరింత పెరుగుతాయి. విదేశాల్లో చదువుకునే భారతీయ విద్యార్థులు విద్య, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది. అదానీ కోసం కేంద్రం భారీగా బగ్గు దిగుమతులకు అనుమతిస్తోన్న విషయం తెలిసిందే. ఈ రంగానికి అధికంగా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఆ బగ్గుతో ఉత్పత్తి చేసిన విద్యుత్ భారం కానుంది. దేశం మొత్తం చమురు వినియోగంలో 85 శాతం దిగుమతుల నుంచి సమకూర్చుకుంటున్నదే.. చమురు దిగుమతులపై భారీగా చెల్లింపులు జరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరగనున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనంగా ఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరుగుతోంది. ఈ పరిణామాలు భారత్‌లో అధిక ధరలకు ఆజ్యం పోయనున్నాయి. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం మరింత ఎగిసిపడనుంది.

# సెకండ్ హ్యాండ్

## కార్ల కొనుగోలుపై జీఎస్టీ బాదుడు?




కారును కొనుగోలు చేయాలని, దానిలో దూర ప్రాంతాలకు విహారానికి వెళ్లాలని, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చాలా మంది కోరుకుంటారు. కానీ కార్ల ధరలు ఎక్కువగా ఉండడంతో తమ కోరికను తీర్చుకోలేరు. అయితే కొందరు సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారు. మంచి కండీషన్ లో ఉండే వాహనాల కోసం ఎదురు చూస్తారు. ప్రస్తుతం ఈ సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ లాభసాటిగా జరుగుతుంది. వీటి అమ్మకాలు జరిపే డీలర్లు బాగా పెరిగారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. సెకండ్ హ్యాండ్ కార్లపై ఉన్న జీఎస్టీని 12 నుంచి 18 శాతానికి పెంచారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జైసల్మేర్ లో డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు వస్తువులపై ఉన్న జీఎస్టీ శ్లాబులను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పాప్ కార్న్ నుంచి పాత కార్ల వరకూ వర్తింపజేశారు. దీనిలో భాగంగా పాత కార్ల విక్రయాలపై ఇప్పటికే ఉన్న 12 శాతం పన్నును 18 శాతానికి పెంచారు. నిబంధనల ప్రకారం 1200 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం, 4 వేల ఎంఎం కంటే ఎక్కువ పొడవైన పెట్రోల్ కార్లు, 1500 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం, 4 వేల ఎంఎం కంటే పొడవైన డీజిల్ కార్లతో పాటు ఎలక్ట్రిక్ కార్లపై కూడా ఇప్పటి వరకూ 12 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. దీని పొడిగిస్తూ కొత్తగా నిర్ణయం తీసుకున్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. పాత కార్లలపై 18 శాతం పన్ను వసూలు చేస్తారన్నది నిజమే. అయితే ఇది వ్యక్తిగతంగా కార్లను విక్రయించిన వారికి వర్తించదు. కేవలం పాత కార్లను అమ్మే డీలర్లపైనే పడుతుంది. అంటే ఒక వ్యక్తి మరో వ్యక్తికి తన కారును విక్రయిస్తే ఎలాంటి పన్ను కట్టనవసరం లేదు. అమ్మేవారు, కొనేవారికి కూడా నిబంధన వర్తించదు. కానీ సెకండ్ హ్యాండ్ కార్లను అమ్మే డీలర్ల నుంచి వాహనాన్ని కొనుగోలు చేస్తే మాత్రం తప్పనిసరిగా కట్టాలి. పాత కారును విక్రయించినప్పుడు వచ్చిన లాభంపైనే డీలర్లు జీఎస్టీ కట్టాల్సి ఉంటుంది. అంతే కానీ ఆ కారును అమ్మిన మొత్తంపై కాదు. ఉదాహరణకు ఒక వ్యక్తి రూ.10 లక్షలకు కారును కొనుగోలు చేశాడు. కొంత కాలం వాడిన తర్వాత దాన్ని రూ.8 లక్షలకు ఒక డీలర్ కు విక్రయించాడు. అనంతరం డీలర్ ఆ కారును రూ.9 లక్షలకు మరో వ్యక్తి అమ్మాడు. ఆ సమయంలో డీలర్ కు వచ్చిన లాభం రూ.లక్షపైనే 18 శాతం జీఎస్టీ కట్టాలి. ఒక వేళ ఆ కారును కొనడానికి ఎవ్వరూ ఆసక్తి చూపడం లేదు. దీంతో డీలర్ దాన్ని రూ.8 లక్షల కంటే తక్కువకు అమ్మేశాడు. ఈ లావాదేవీలో అతడికి నష్టం వచ్చింది. కాబట్టి జీఎస్టీ కట్టనవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సెకండ్ హ్యాండ్ కార్ల పరిశ్రమను దెబ్బతీస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# మళ్లీ స్వల్పంగా పెరిగిన పసిడి, వెండి ధరలు



ఏడాదిలో చివరి వారానికి వచ్చేశాం.. మరికొన్ని రోజుల్లో కొత్త ఏడాదిలో అడుగు పెట్టనున్నాం. దీంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గలు చోటు చేసుకుంటూ అస్థిరంగా కొనసాగుతున్నాయి. ట్రంప్ అమెరిక అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత అంతర్జాతీయంగా పసిడి ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రభావం దేశీయంగా కూడా పడుతోంది. అయితే బంగారం నగలకు డిమాండ్ నెలకొంది. దీంతో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్ళీ ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. ముదుపరులు బంగారం, వెండిని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. మరోవైపు మహిళలకు పసిడి కొనుగోలుకి ఆసక్తిని చూపిస్తున్నారు. దీంతో గత కొంతకాలంగా పసిడి, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. యుఎస్ డాలర్ విలువ బలపడితే దేశీయంగా పసిడి ధర నేలకి దిగి వస్తుంది. 014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. మరోవైపు కొత్త సంవత్సరం రానున్న నేపథ్యంలో పసిడి ధరలపై ప్రభావం చూపిస్తోంది. బంగారానికి భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో దేశంలో బంగారం ధర ఈ రోజు (గురువారం డిసెంబర్ 26వ తేదీన) స్వల్పంగా పెరిగింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల తో పాటు దేశంలో ప్రధాన నగరాల్లో బంగారం ధరపై ప్రభావం పడింది. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో పాటకులకు అందిస్తున్నాం. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. హ్యెదరాబాద్ ఈరోజు 22 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాములు) పది రూపాయలు పెరిగి.. రూ. 71,010 లుగా కొనసాగుతోంది. 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రాము) రూ. 10 లు పెరిగి రూ.77,460లు గా ఉంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నం, పొద్దుటూరు, వరంగల్ లో కొనసాగుతున్నాయి.

# తగ్గిన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు



దేశంలో క్రెడిట్ కార్డు చెల్లింపుల్లో తగ్గుదల చోటుచేసుకుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.2.02 లక్షల కోట్ల రికార్డ్ చెల్లింపులు చోటు చేసుకోగా.. నవంబర్‌లో 16.1 శాతం తగ్గి రూ.1.70 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఆఫ్‌లైన్‌లో జరిగే పాయింట్ ఆఫ్ సేల్ లావాదేవీలూ నెలవారీగా 14 శాతం తగ్గగా.. ఆన్‌లైన్ చెల్లింపుల్లో ఏకంగా 17.5 పతనం నమోదైంది. గడిచిన నెలలో యాక్సిస్ బ్యాంక్ తన క్రెడిట్ కార్డుల వ్యయంలో 24 శాతం, ఎస్‌బిఐ కార్డ్ 21 శాతం, కోటక్ మహీంద్రాబ్యాంక్ 16.8 శాతం చొప్పున పతనం నమోదైంది. నవంబర్‌లో ఎస్‌బిఐ అత్యధికంగా 2.31 లక్షలు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 1.87 లక్షలు, ఐసిఐసిఐ బ్యాంక్ 50,767 చొప్పున కొత్త కార్డులను జారీ చేశాయి. యాక్సిస్ బ్యాంక్ మాత్రం 39,734 కార్డుదారుల్ని కోల్పోయింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మొత్తం క్రెడిట్ కార్డుల జారీ 7.8 లక్షలుగా ఉండగా.. నవంబర్‌లో 73 శాతం క్షీణతతో 3.5 లక్షలకు తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో మందగమనాన్ని చవిచూసిన భారత ఆర్థిక వ్యవస్థ ఆ తర్వాత క్రమంగా పుంజుకుంటుందని ఆర్‌బిఐ తన బులిటెన్‌లో పేర్కొంది. రికవరీకి పండుగల సీజన్, గ్రామీణ డిమాండ్ పెరుగుదల దోహదం చేస్తోందని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ మైఖెల్ దేబబ్రత పాత్ర నేతృత్వంలోని బృందం 'స్టేట్ ఆఫ్ ది ఎకానమీ' పేరుతో రూపొందించిన డిసెంబర్ బులెటిన్ విశ్లేషించింది. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటంతో పాటు వృద్ధి సమతౌల్యతతో ప్రపంచ ఆర్థిక సవాళ్లను తట్టుకుంటూ పురోగమిస్తోందని పేర్కొంది. భారత జిడిపిని 6.8 శాతంగా ఆర్‌బిఐ అంచనా వేయగా.. సెప్టెంబర్ త్రైమాసికంలో 5.4 శాతానికి పరిమితమైన విషయం తెలిసిందే.

తెలంగాణ సేన

శుక్రవారం, 27 డిసెంబర్, 2024

# మనుస్మృతి మానవాళికి మరణ శాసనం




న్యూఢిల్లీ: మనుస్మృతి మానవాళికి మరణ శాసనం లాంటిదని పలువురు వక్తలు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా బుధవారం పలుచోట్ల వామపక్షాలు, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కరిస్టుల ఆధ్వర్యంలో 'మనుస్మృతి దహన దినం' పాటించారు. ఈ ఏడాది మనుస్మృతి పత్రాలతో పాటు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను కూడా తగులపెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలు, సమావేశాలు, నిరసన ప్రదర్శనల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రివర్గం నుంచి అమిత్ షాను తక్షణమే తొలగించాలనిడిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యాక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ప్రొఫెసర్ రతన్ లాల్ ప్రసంగించారు. మనుస్మృతి.. కుల వ్యవస్థను చట్టబద్ధం చేసిన అత్యంత ప్రమాదకరమైన అంశంగా ఆనాడే అంబేద్కర్ నొక్కిచెప్పారని వెంకట్, రతన్‌లాల్ గుర్తు చేశారు. ఇది అణగారిన ప్రజలకే కాకుండా సమస్త సమాజ వినాశనానికి దారితీసే దుర్మార్గమైన అంశమని హెచ్చరించారు. 97 ఏళ్ల క్రితం మనుస్మృతిని దగ్ధం చేయడం ద్వారా దానిప్రమాదాన్ని ముందు తరాలు మేల్కనేటట్లు చేశారనిగుర్తు చేశారు. అందుకే రాజ్యాంగ రచన సమయంలో లౌకికతత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం నిషేధానికి అంబేద్కర్ అంతటి ప్రాధాన్యత ఇచ్చారనిపేర్కొన్నారు. మహిళల సమానత్వాన్ని కోరుకున్నారని, ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. మతోన్మాదంతో పాటు మత ఛాందస్సాన్ని కూడా అంబేద్కర్ జీవితాంతం వ్యతిరేకిస్తూ వచ్చారని స్మరించుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం స్థానంలో అత్యంత ప్రమాదకరమైన మనుస్మృతిని తీసుకొచ్చేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమిత్ షా ఇటీవల అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఆర్ఎస్ఎస్, హిందుత్వ వాదులు రాజ్యాంగాన్ని విచ్ఛిను చేయడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. అందుకు అంబేద్కర్ ఆటంకంగా ఉన్నారని, కాబట్టి బరితెగించి అమిత్ షా నిండు సభలో అంబేద్కర్‌ని అవమానించారని పేర్కొన్నారు. అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) నేత నత్తు ప్రసాద్, ఎఐఎడబ్ల్యుయు నేత విక్రమ్ సింగ్, అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) నేత కృష్ణప్రసాద్, నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

# హసీనాపై కక్ష సాధింపు చర్యలు

వాషింగ్టన్ : అవామీ లీగ్ నాయకత్వంపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడేందుకు జ్యుడీషియరీని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వజీద్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. హసీనాను బంగ్లాదేశ్‌కు అప్పగించాలని కోరుతూ భారత్‌కు లేఖ రాశామని సోమవారం తాత్కాలిక ప్రభుత్వం పేర్కొను రెండు రోజుల తర్వాత వజీద్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసనలకు దిగడంతో ఈ ఏడాది ఆగస్టు 5న హసీనా బంగ్లాదేశ్ నుండి పారిపోయి భారత్‌లో నివసిస్తున్నారు. మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు, ఊచకోతకు పాల్పడినందుకు హసీనా, పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, మిలటరీ, పౌర మాజీ నేతలపై బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ అరెస్టు వారంట్లు జారీ చేసింది.



హసీనాపై విచారణ చేపట్టేందుకు యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం న్యాయమూర్తులను, ప్రాసిక్యూటర్లను నియమించడాన్ని ప్రస్తావిస్తూ వజీద్ ఇదొక రాజకీయ కక్ష సాధింపు చర్య అని విమర్శించారు. అవామీ లీగ్ నాయకత్వాన్ని వేధించేందుకు ఇది మరొక ప్రయతుమని వ్యాఖ్యానించారు. హసీనాకు వ్యతిరేకంగా ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు జారీ చేసిందంటూ తప్పుడు ప్రచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా వ్యాప్తి చేస్తున్నారని వజీద్ విమర్శించారు. అమెను స్వదేశానికి రప్పించి, యూనస్ ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకు ఒక ప్రహసనంగా విచారణను చేపట్టాలని భావిస్తున్నారని విమర్శించారు.

# ప్రముఖ మలయాళ రచయిత వాసుదేవన్ నాయర్ కన్నుమూత



కోజికోడ్ : ప్రముఖ మలయాళ రచయిత ఎంటి వాసుదేవన్ నాయర్ బుధవారం తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 91 ఏళ్లు. భారత దేశపు అత్యుత్తమ రచయితల్లో ఒకరిగా గుర్తింపు పొందిన వాసుదేవన్ నాయర్ సినిమా స్క్రీన్ ప్లే రైటింగ్ కళలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పొన్నాని సమీపంలోని కూడళ్లూరు అనే గ్రామంలో జన్మించిన వాసుదేవన్ చిన్నతనం నుంచే రచనలు సాగించారు. 29 ఏళ్లకే మళయాళ సాహిత్యంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తరువాత తన అసాధారణమైన స్క్రిప్ట్ రైటింగ్‌తో సినిమాలకు కొత్త కొన్ని వన్నెలు తీసుకొచ్చారు. 1965లో మురప్పెన్ను అనే సినిమాకు మొదటిసారిగా స్క్రిప్ట్ రాశారు. కొన్ని చిత్రాలకు వాసుదేవన్ స్వయంగా దర్శకత్వం కూడా వహించారు. దర్శకుడిగా తొలి సినిమానే (1974, నిర్మాల్యం) జాతీయ ఉత్తమ చిత్రంగా అవార్డు గెలుచుకుంది. అయినా సరే వాసుదేవన్ సినిమాలకు దర్శకత్వం వహించడంపై పెద్దగా ఆసక్తి కనబర్చలేదు. ఒరు వడక్కన్ వీరగాథ, అమృతం గమ్య, పంచాగ్ని, పరిణయం, అక్షరంగల్, ఆల్కూట్టితిల్ తనియే, తాజ్వారం వంటి సినిమాలు వాసుదేవన్ స్క్రిప్ట్‌తో క్లాసిక్స్‌గా మారాయంటే అతిశయోక్తి కాదు. అలాగే ఆయన రాసిన రండమూజం, అసురవిత్తు, మంజు, కాలం, నలుకెట్టు వంటి ఫిక్షన్ నవలలు ఇప్పటికీ దశాబ్ధాల తరువాత కూడా పున ముద్రించబడుతన్నాయంటే అవి ఎంతగా ప్రాచుర్యం పొందాయో ఊహించుకోవచ్చు. నవలలతో పాటు చిన్న కథలను కూడా ఆయన రాశారు. వాసుదేవన్ అనేక రచనలు ఆంగ్లంలోకి అనువదించబడ్డాయి. 1995లో జ్ఞానపీఠ్ అవార్డు గెలుచుకున్నారు. మాతృభూమి పత్రికకు సంపాదకుడిగానూ వాసుదేవన్ బాధ్యతలు నిర్వహించారు. ఎడిటర్‌గా అనేక మంది యువ రచయితలకు మార్గదర్శకత్వం వహించారు.



# పర్భనీలో పోలీసు కస్టడీలో హత్యకు గురైన విద్యార్థి కుటుంబానికి సిపిఎం బృందం పరామర్శ

ముంబయి : మహారాష్ట్రలోని పర్భనిలో పోలీసు కస్టడీలో హత్యకు గురైన న్యాయ విద్యార్థి సోమ్‌నాథ్ సూర్యవంశీ కుటుంబాన్ని సిపిఎం ప్రతినిధి బృందం బుధవారం పరామర్శించింది. కుటుంబ సభ్యులను ఓదార్చి అన్నివేళలా అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. పర్భనిలో రాజ్యాంగ ప్రతిమ ధ్వంసాన్ని ఖండిస్తూ ప్రదర్శనలు నిర్వహించిన ప్రజాస్వామ్యవాదులపైనా, దళితులపైనా పోలీసులు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగానే పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో సూర్యవంశీ కూడా ఉన్నారు. కస్టడీలో చిత్రహింసలకు గురి చంపేశారు. పోస్టుమార్టం నివేదికలోనూ వంశీది హత్యేనని తేలింది. దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోనిబిజెపి-ఎన్‌డిఎ ప్రభుత్వం అందించిన రూ .10 లక్షల నష్ట పరిహారాన్ని సోమ్‌నాథ్ కుటుంబం తిరస్కరించింది. దానికి బదులుగా సోమ్‌నాథ్ హత్యకు కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాజ్యాంగ ప్రతిమ ధ్వంసం విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురై స్థానిక దళిత సంఘం నేత విజయ్ వాకోడే గుండెపోటుతో చనిపోయారు. ఆయన కుటుంబాన్ని కూడా సిపిఎం బృందం పరామర్శించింది. ఈ బృందంలో సిపిఎం పర్భని జిల్లా కార్యదర్శి ఉద్ధవ్ పౌల్, నాయకులు రాంరాజే మహదీక్, నాసిర్ షేక్, బీడ్, బభ్రువాహన్ పోత్భారే ఉన్నారు.

# మొజాంబిక్‌లో ఎన్నికల హింస

మాపుటో : వివాదాస్పదంగా మారిన మొజాంబిక్ ఎన్నిన్నికల్లో పాలక పార్టీ ఫ్రిలిమో విజయం సాధించిందని సుప్రీం కోర్టు ధ్రువీకరించడంతో దేశవ్యాప్తంగా అశాంతి చెలరేగింది. ఈ సందర్భంగా చోటు చేసుకున్న హింసాకాండలో 21మంది మరణించారని హోం శాఖ వర్గాలు తెలిపాయి. మరణించిన వారిలో ఇద్దరు పోలీసు అధికారులు కూడా వున్నారని హోం మంత్రి పాస్కోల్ రోండా చెప్పారు. అక్టోబరులో జరిగిన ఈ ఎన్నికలకు సంబంధించి సోమవారం కోర్టు ధృవీకరణ వెలువడింది. అప్పటి నుండి సరికొత్తగా నిరసనలు ప్రారంభమయ్యాయి. సోమవారం నుండి ఇప్పటివరకు 236 హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నాయి. 13 మంది పోలీసు అధికారులతో సహా 25 మంది గాయపడ్డారని హోం మంత్రి తెలిపారు. ఫ్రిలిమో విజేత అని రాజ్యాంగ మండలి ధృవీకరించిన వెంటనే ఈ నిరసనలు వెల్లువెత్తాయి. అక్టోబరు 9న జరిగిన ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ బాగా జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటివరకు78మందినిఅరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. కీలకమైన ప్రాంతాల్లో సాయుధ బలగాల మోహరింపు చేసినట్లు చెప్పారు. ప్రత్యర్థులు, ఎన్నికల పరిశీలకుపదే పదే రిగ్గింగ్‌కు పాల్పడినట్లు ఫ్రిలిమో పై ఆరోపణలు చేసినా, ఆ పార్టీ మాత్రం వీటిని తిరస్కరిస్తూ వస్తోంది.

# కజకిస్తాన్‌లో కూలిన విమానం



మాస్కో : అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 67 మంది ప్రయాణికులతో వెళ్తుండగా కజకస్తాన్ నగరమైన అక్టౌలో బుధవారం కూలిపోయింది. ఈ ప్రమాదంలో 30 మందికి పైగా ప్రయాణికులు మరణించారు. ప్రమాద సమయంలో విమానంలో ఐదుగురు సిబ్బందితో సహా 67 మంది ఉన్నారని కజకస్తాన్ అత్యవసర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటివరకు నాలుగు మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం చనిపోయినవారిలో ఇద్దరు విమాన పైలట్లు కూడా ఉన్నారు. అక్టౌ నగరానికి 3కిలోమీటర్ల దూరంలో విమానం అత్యవసరంగా దిగిందని అంతకుముందు అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. అజర్‌బైజాన్ రాజధాని బాకూ నుండి బయలుదేరిన ఈ విమానం రష్యా నగరమైన గ్రోజ్నీకి వెళ్ళాల్సి వుంది. ప్రయాణికుల్లో 37 మంది అజర్‌బైజాన్ పౌరులు కాగా, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజక్ జాతీయులు, ముగ్గురు కిర్గిస్తాన్ జాతీయులు వున్నారని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. అగ్ని గోళంలా భూమిపై కూలిపోవడానికి ముందుగా విమానం ఒక్కసారిగా బాగా కిందకు వంగినట్లు మొబైల్ ఫోన్ ఫుటేజీ ద్వారా తెలుస్తోంది. విమానం ప్రధాన భాగం విడిపోయి దూరంగా పడిపోయినట్లు మరో వీడియోలో తెలుస్తోంది. బతికి బయటపడిన వారు విమాన శిథిలాల్లో చిక్కుకున్న వారిని లాగడం కూడా కనిపిస్తోంది. ఫ్లైట్ రాడార్ నుండి అందిన డేటా ప్రకారం కూలిపోవడానికి కొద్ది నిముషాలు ముందు విమానం గాల్లోనే పల్టీలు కొట్టినట్లుగా భావిస్తున్నారు. జిపిఎస్ జామింగ్ కూడా ఒక కారణమై వుండవచ్చని ఫ్లైట్ రాడార్ పేర్కొంది. సంఘటనా స్థలంలోనే దర్యాప్తు జరపడానికి అధికారుల బృందం అక్కడకు బయలుదేరి వెళ్ళింది. సంఘటన పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్ బాధితుల కుటుంబాలకు సానుభూతిని తెలియచేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, అలియెవ్‌తో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు.

# ఆఫ్ఘనిస్తాన్ పై పాకిస్థాన్ వైమానిక దాడులు

అఫ్ఘనిస్తాన్ : ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడుల్లో మృతుల సంఖ్య 46కు చేరినట్లు తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలో నాలుగు గ్రామాలే లక్ష్యంగా వైమానిక దాడులు జరిగాయి. ఇందులో 46 మంది చనిపోగా మరో ఆరుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉందని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. ఈ దాడులను అనాగరిక చర్యగా తాలిబన్ రక్షణశాఖ పేర్కొంది. వీటికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ దాడుల్లో వజీరిస్థానీ శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు సమాచారం. అఫ్ఘన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్థాన్ ఆరోపిస్తుంది. ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు ఖండిస్తున్నాయి. మార్చి నెలలోనూ అఫ్ఘన్‌పై వైమానిక దాడులు చేసిన పాక్.. తాజాగా మరోసారి ఈ దాడులకు పాల్పడింది. అయితే, వీటిపై పాక్ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన రాలేదు.

# దారిమళ్లుతున్న స్థానిక నిధులు

న్యూఢిల్లీ: దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచాయతీరాజ్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న గ్రాంట్లను రాష్ట్రాలు సరిగా వినియోగించడం లేదు. గ్రాంట్ల నిర్వహణ, నిధుల వినియోగం, ఆర్థిక వివరాల సమర్పణ, రికార్డుల నిర్వహణ వంటి విషయాలలో అనేక లోపాలు కన్పిస్తున్నాయని పార్లమెంటరీ కమిటీ తేల్చింది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు నివేదిక అందజేసింది. కేంద్రం అందజేస్తున్న నిధులను రాష్ట్రాలు ప్రాధాన్యత లేని రంగాలకు దారిమళ్లిస్తున్నాయని, నిధుల వినియోగంలో పారదర్శకత లోపించిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. కమిటీ ఇటీవల తన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. పదిహేనవ ఆర్థిక సంఘం (2021-26) సిఫార్సుల మేరకు పంచాయతీరాజ్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కేంద్రం నుండి గ్రాంట్లు పొందుతున్నాయి. ఈ గ్రాంట్ల కాలపరిమితి 2026 మార్చి 31తో ముగుస్తుంది. పంచాయతీరాజ్ సంస్థలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ రీసైక్లింగ్ వంటి మౌలిక సేవల కోసం కేంద్రం ఇస్తున్న గ్రాంట్లను ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలు ఉపయోగించలేదని కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలకా నేతృత్వంలోని కమిటీ గుర్తించింది. దేశంలో అత్యధికంగా 59,889 పంచాయతీరాజ్ సంస్థలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల కోసం కేంద్రం విడుదల చేసిన గ్రాంట్లలో సుమారు 45 శాతం నిధులను ఖర్చు చేయలేదు (ఈ సంవత్సరం నవంబర్ 21 నాటికి). 'ఉత్తరప్రదేశ్ ప్రారంభ నిల్వ రూ.3,607.82 కోట్లు. అదనపు కేటాయింపు రూ.3,705.35 కోట్లు. దీంతో అందుబాటులో ఉన్న మొత్తం నిధులు రూ.7,313.17 కోట్లు. అయితే ఇందులో కేవలం రూ.4,030.53 కోట్లను మాత్రమే వినియోగించారు. రూ.3,282.65 కోట్లను ఉపయోగించలేదు' అని కమిటీ తెలిపింది. అదే విధంగా మహారాష్ట్రకు రూ.7,276.28 కోట్లు కేటాయిస్తే రూ.5,023.68 కోట్లు ఉపయోగించలేదు. మౌలిక అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు కేటాయించిన నిధులను సైతం అనేక రాష్ట్రాలు ఖర్చు చేయలేదు. మహారాష్ట్ర, తమిళనాడు, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వద్ద ఈ తరహా నిధులు రూ.1,900 కోట్ల నుండి రూ.3,643 కోట్ల వరకూ ఖర్చు పెట్టకుండా వాటి ఖజానాలో అలాగే ఉండిపోయాయి.

# సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఒప్పందం

ఐక్యరాజ్య సమితి : సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే యత్నాల్లో భాగంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ మంగళవారం ఒక ఒప్పందాన్ని ఆమోదించింది. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల మధ్య గత 20ఏళ్ళలో కుదిరిన మొదటి అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఒప్పందమిది. చట్టబద్ధంగా కట్టుబడి వుండే ఈ ఒప్పందం సమాచారం, కమ్యూనికేషన్ సాంకేతికతలను దుర్వినియోగం చేయడం వల్ల తలెత్తే గణనీయమైన ముప్పులను గుర్తించింది. సమాచార సాంకేతికతను దుర్వినియోగం చేయడంతో అనూహ్యమైన రీతిలో, విస్తృత పరిధిలో, చాలా వేగంగా నేర కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయని ఒప్పందం పేర్కొంది. ఇటువంటి నేరాలు ప్రభుత్వాలపై, సంస్థలపై, వ్యక్తులపై కలగచేసే ప్రతికూల ప్రభావాలను ప్రముఖంగా పేర్కొంది. తీవ్రవాదం, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు వంటి వాటి నుండి రక్షించడంపై ప్రధానంగా దృష్టి పెట్టింది. సైబర్ నేరాల బాధితులు పెరిగిపోతున్నారని ఈ ఒప్పంద పత్రం ఆందోళన వ్యక్తం చేసింది. సభ్య దేశాల మధ్య అవసరమైన సాంకేతిక సహకారం అందించుకోవాల్సిన, సహకరించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. వచ్చే ఏడాది నోరులో జరిగే కార్యక్రమంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి. 90రోజుల్లోగా అమల్లోకి వస్తుందని యుఎన్ పత్రికా ప్రకటన పేర్కొంది. సురక్షితమైన సైబర్ స్పేస్‌ను ఈ ఒప్పందం పెంపొందిస్తుందని, అన్ని దేశాలు ఇందులో చేరాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ పిలుపిచ్చారు.

# పార్లమెంట్ సాక్షిగా.. నిప్పంటించుకుని ఆత్మాహత్యాయత్నం

న్యూఢిల్లీ: ఏం కష్టమెచ్చిందో ఏమో.. ఒక వ్యక్తి ఏకంగా పార్లమెంట్ ముందే నిప్పు అంటించుకుని ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, రైల్వే పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. 95 శాతం గాయాలైన అతని పరిస్థితి విషమంగా ఉందని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పార్లమెంట్‌కు ఎదురుగా ఉండే రైల్వే భవన్ సమీపంలోని పార్క్‌లో నిప్పు అంటించుకుని పార్లమెంట్ మైపు పరుగులు తీస్తుండగా ఇతన్ని రక్షించారు. ఆస్పత్రికి తరలించారు. బాధితుడి వద్ద పాక్షికంగా కాలిపోయిన రెండు పేజీల సూసైడ్ నోట్‌ను గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పట్‌కు చెందిన జితేంద్రగా బాధితుడ్ని గుర్తించారు. కుటుంబ సమస్యలతో ఈ దారుణానికి పాల్పడినట్టు భావిస్తున్నారు. ప్రస్తుతం పార్లమంట్ సమావేశాలు జరగడం లేదు. శీతాకాల సమావేశాలు ఈ నెల 20తో ముగిసాయి.

# ప్రయివేటు రైలు ఆలస్యానికి పరిహారం బంద్

న్యూఢిల్లీ : ప్రయివేటు రైళ్లు ఆలస్యమైనందుకు ప్రయాణికులకు పరిహారం అందించే పథకాన్ని భారత రైల్వే నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దీనిని ఆపేసింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద వార్తా సంస్థ పీటీఐ దాఖలు చేసిన దరఖాస్తుకు స్పందనగా భారత రైల్వేకు చెందిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) నుంచి ఈ సమాచారం అందింది. ఐఆర్‌సీటీసీ ప్రకారం.. ఈ పథకం కింద 2019 అక్టోబర్ 4 నుంచి 2024 వరకు ప్రయాణికులకు రూ.26 లక్షల పరిహారం అందింది. 2023-24లోనే ప్రయాణికులకు రూ.15.65 లక్షల పరిహారం అందించింది. ప్రయివేటు రైళ్ల ఆలస్యం విషయంలో పరిహారాన్ని అందించే పథకం 2024, ఫిబ్రవరి 15 నుంచి నిలిపివేయబడిందని ఐఆర్‌సీటీసీ వివరించింది. అయితే, ఇది నిలిపివేయటానికి గల కారణాన్ని వెల్లడించటానికి నిరాకరించింది. ఇది గోప్యమని పేర్కొనటం గమనార్హం. ఐఆర్‌సీటీసీ రెండు తేజస్ రైళ్లను నడుపుతున్నది. ఒకటి.. న్యూఢిల్లీ నుంచి లక్నో వరకు, ఇంకొకటి.. అహ్మదాబాద్ నుంచి ముంబయికి నడుస్తున్నాయి.

# తినే ఆహారంలో ఈ పండ్లు, కూరగాయలు చేర్చుకోండి



శీతాకాలంలో చాలా మంది వ్యక్తులు డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కొంటారు. దాహం లేదంటూ నీరు తాగడం తగ్గించేస్తారు. అటువంటి పరిస్థితిలో శరీరం హైడ్రేట్ గా ఉండాలంటే తినే ఆహారంలో కొన్ని పండ్లు, కూరగాయలను జోడించాలి. ఈ రోజు శీతాకాలంలో డీహైడ్రేట్ సమస్య నుంచి ఉపశమనం కోసం ఏ పండ్లు, కూరగాయలు తినాలో తెలుసుకుందాం. చలికాలం రాగానే చలికి దూరంగా ఉండేందుకు వెచ్చని బట్టలు, వేడి ఆహార పదార్థాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టడం ప్రారంభిస్తాం. అదే సమయంలో నీరు తాగడం కూడా తగ్గించేస్తారు. దీంతో శరీరం తరచుగా నీటి కొరతకు గురవుతుంది. ఎందుకంటే చలిలో మనకు తక్కువ దాహం అనిపిస్తుంది. ఇది డీహైడ్రేషన్ సమస్యను కలిగిస్తుంది, దీని కారణంగా చర్మం పొడిగా మారుతుంది. నీరసంగా ఉంటుంది. నీటి లోపాన్ని నివారించడానికి.. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి తినే ఆహారంలో నీరు అధికంగా ఉండే పండ్లను, కూరగాయలను చేర్చుకోవాలి. ఇవి శరీరంలోని నీటి కొరతను తీర్చడమే కాదు పోషకాహారాన్ని సమృద్ధిగా కలిగి ఉండి, చలికాలంలో వచ్చే వ్యాధుల నుంచి కాపాడతాయి. శీతాకాలంలో తినడానికి చాలా ఉపయోగకరంగా ఉండే ఆ ప్రత్యేకమైన పండ్లు, కూరగాయల గురించి తెలుసుకుందాం. కమలా ఫలం: చలికాలం రాగానే మార్కెట్‌లో కమలా ఫలం సందడి మొదలవుతుంది. చలికాలంలో వీటిని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. విటమిన్ సి , నీరు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉండటమే కాదు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆరెంజ్ శీతాకాలంలో జలుబు , దగ్గు నుంచి రక్షించడంలో కూడా సహాయపడుతుంది. అటువంటి పరిస్థితిలో, శీతాకాలంలో ఖచ్చితంగా కమలా ఫలం తినాలి. ముల్లంగి: భారతీయ వంటగదిలో దొరికే దుంప కూరలో ముల్లంగి ఒకటి. దీనిని సలాడ్‌గా విరివిగా తింటారు. ముల్లంగిలో 90% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. శరీరం నుంచి విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. అటువంటి పరిస్థితిలో తప్పనిసరిగా తినే ఆహారంలో ముల్లంగిని చేర్చుకోవాలి. దీన్ని సలాడ్‌తో పాటు కూరగాయగా కూడా తినవచ్చు. క్యారెట్: క్యారెట్లు విటమిన్ ఎ , నీటికి అద్భుతమైన మూలం. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాదు శరీరంలో నీటి కొరతను కూడా తీరుస్తుంది. శీతాకాలంలో క్యారెట్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. అందుకే వీలైతే క్యారెట్ జ్యూస్ తాగండి. క్యారెట్ కూర కూడా తయారుచేసుకుని తినవచ్చు. పాలకూర: పాల కూరలో నీరు, ఇనుము పుష్కలంగా లభిస్తాయి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడంతో పాటు శక్తిని కూడా అందిస్తుంది. పాలకూరతో తయారు చేసిన కూరగాయలు, సూప్‌లు శీతాకాలంలో మంచి ఎంపిక. అందువల్ల, తినే ఆహారంలో పాలకూరను ఖచ్చితంగా చేర్చుకోండి. అంతేకాదు మిక్స్ వెజ్ జ్యూస్‌లో పాలకూరను కలుపుకుని కూడా తాగవచ్చు. టొమాటో: టొమాటోలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిలో లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల శరీరం హైడ్రేషన్‌తో పాటు చర్మం మెరుస్తుంది. చలికాలంలో టొమాటో సూప్ లేదా సలాడ్ తప్పకుండా తినండి. దీంతో శరీరంలో నీటి కొరత ఉండదు. చలికాలంలో వచ్చే చర్మ సమస్యల నుంచి దూరం చేసుకోవచ్చు.

# ఆరోగ్యప్రయోజనాల గని క్యాబేజీ



ఇది కేన్సర్ ను నివారిస్తుంది అని వెబ్ ఎండీ తెలిపింది. క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందకుండా చేస్తుంది. క్యాబేజీ అన్ని సీజన్లలో మార్కెట్లో సులభంగా అందుబాటులో ఉంటుంది. క్యాబేజీలో ఆంథోసైనిన్స్ ఉంటాయి. ఆర్థ్రరైటీస్ సమస్యలకు చెక్ పెడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు బీపీని తగ్గిస్తుంది. దీంతో గుండె సమస్యలకు చెక్ పెడుతుంది. మన రోజువారి ఆహారంలో తప్పనిసరిగా ఆకుకూరలు, కూరగాయలు ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు. అలాగే, అన్ని కూరగాయలతో పాటు క్యాబేజీని కూడా తప్పనిసరిగా తినమని చెబుతుంటారు. క్యాబేజీలో ఉండే పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలిస్తే అస్సలు తినకుండా ఉండలేరు. క్యాబేజీలో రోగనిరోధక శక్తి పెంచే గుణం ఉంటుంది. డయాబెటిక్, థైరాయిడ్ సమస్యలను సైతం క్యాబేజీ సమర్థంగా ఎదుర్కొంటుంది. క్యాబేజీ తినడం వల్ల కలిగే మరిన్ని ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం. క్యాబేజీలో ఎక్కువ శాతం నీరు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మనకు రోజంతటికీ కావాల్సిన హైడ్రేషన్ అందిస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నించేవారికి మంచిది. క్యబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు క్యాబేజీలో ఫైబర్, విటమిన్ కే, సీ కూడా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మంచిది. ప్రాణాంతక గుండె, క్యాన్సర్ సమస్య నుంచి మనల్ని కాపాడుతుంది. క్యాబేజీలో యాంటీహైపర్‌గ్లైసెమిక్ గుణం కలిగి ఉంటుంది. ఇది మధుమేహం బాధితులకు మంచిది. డయాబెటిస్ నెఫ్రోపతి నుంచి కాపాడుతుంది.

క్యాబేజీలో గ్లూకోసైనోలేట్స్, సల్ఫర్ ఉంటుంది. అంతేకాదు క్యాబేజీలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కేన్సర్ ను నివారిస్తుంది అని వెబ్ ఎండీ తెలిపింది. క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందకుండా చేస్తుంది. క్యాబేజీ అన్ని సీజన్లలో మార్కెట్లో సులభంగా అందుబాటులో ఉంటుంది. క్యాబేజీలో ఆంథోసైనిన్స్ ఉంటాయి. ఆర్థ్రరైటీస్ సమస్యలకు చెక్ పెడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు బీపీని తగ్గిస్తుంది. దీంతో గుండె సమస్యలకు చెక్ పెడుతుంది. ఫైబర్ పుష్కలంగా ఉండే క్యాబేజీ చెడు కొలెస్ట్రాల్ తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఇది కడుపు అల్సర్ రాకుండా చేస్తుంది. క్యాబేజీని డైట్లో చేర్చుకోవడం వల్ల మన శరీర పనితీరు కూడా మెరుగవుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య కూడా మీ దరిచేరదు. శరీరంలో మంట వాపు సమస్యలకు కూడా క్యాబేజీ చెక్ పెడుతుంది. దీంతో కేన్సర్, గుండె సమస్యలు, డయాబెటీస్, అల్జీమర్స్‌తో బాధపడేవారికి ఎంతో ఆరోగ్యం.

# బ్లూటీతో బోలేడు బెనిఫిట్స్



బ్లూ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్, రక్తపోటు తగ్గుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుందని భావిస్తున్నారు. బ్లూ టీలోని ఆంథోసైనిన్స్ మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కోన్‌ఫ్లవర్ సారంలో ఉండే పదార్థాలు కార్బోహైడ్రేట్ల విచ్ఛిన్నం, శోషణను నెమ్మదిస్తాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి, చర్మం ముడుతలను తగ్గించుకోవడానికి చాలా మంది చాలా రకాల ప్రయత్నాలు చేస్తుంటారు.

అయితే, మీరు ఎప్పుడైనా బ్లూటీని ప్రయత్నించారా..? ఈ టీని క్రమం తప్పకుండా తీసుకోవటం వల్ల బరువు తగ్గి, మరింత చర్మం కాంతివంతంగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బ్లూ టీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ టీతో అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బ్లూ టీతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. శంఖుపూల గురించి వినే ఉంటారు. ఇటీవలి కాలంలో ఈ మొక్క దాని యాంటీఆక్సిడెంట్, ఆరోగ్యకరమైన లక్షణాలపై అనేక అధ్యయనాలు జరిగాయి. ముఖ్యంగా, కొన్ని అధ్యయనాలు శంఖం పువ్వు బరువు తగ్గడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని, అలాగే చర్మం, జుట్టును అందంగా మార్చడంలో సహాయపడుతుందని తేలింది. బ్లూ టీ జీర్ణక్రియ వ్యవస్థను మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తరచుగా జీర్ణక్రియ సమస్యలతో బాధపడేవారు ప్రతిరోజు రెండు కప్పుల చొప్పున బ్లూ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. బ్లూ టీలో యాంటీ స్ట్రెస్ గుణాలు ఉన్నాయి. ఇది ఆందోళన లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. బ్లూ టీ ఉబ్బసం నుండి ఉపశమనం కలగిస్తుంది. జ్వరాన్ని తగ్గిస్తుంది. మధుమేహాన్ని నివారించడంలో కూడా సహాయపడుతుంది. బ్లూ టీ, గ్రీన్ టీ పూర్తిగా హెర్బల్. సహజంగా కెఫిన్ లేనిది. అలాగే, ఇది యాంటీఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్లేవనాయిడ్స్, టానిన్లు, పాలీఫెనాల్స్ వంటి రోగనిరోధక శక్తిని కలిగించే, శోథ నిరోధక పదార్థాల ముఖ్యమైన సాంద్రతలను కలిగి ఉంటుంది. టీ ఆకులకు బదులుగా పువ్వులను ఉపయోగించి బ్లూ టీని తయారు చేస్తారు. గ్రీన్ టీ వలె కాకుండా, బ్లూ టీ కెఫిన్ రహితమైనది. బ్లూ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అని పిలువబడే ఫ్రీ రాడికల్-స్కావెంజింగ్ పదార్థాలు శరీరానికి మేలు చేస్తాయి. మీ శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ఫలితంగా ఆక్సీకరణ ఒత్తిడి సంభవించవచ్చు. ఇవి అనేక వ్యాధులకు దారితీస్తాయి. బ్లూ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్, రక్తపోటు తగ్గుతుంది.

ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుందని భావిస్తున్నారు. బ్లూ టీలోని ఆంథోసైనిన్స్ మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కోన్‌ఫ్లవర్ సారంలో ఉండే పదార్థాలు కార్బోహైడ్రేట్ల విచ్ఛిన్నం, శోషణను నెమ్మదిస్తాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.

# మధుమేహం బాధితులకు అద్భుత ఫలం



ప్యాషన్ ఫ్రూట్‌లో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం ద్వారా, శరీరంలోని జీవక్రియ వేగంగా జరుగుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది మరియు బరువును అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే పిసెటానాల్, స్కిర్పుసిన్ బి అనే సమ్మేళనం గుండె జబ్బుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్త ప్రసరణను సక్రమంగా నిర్వహిస్తుంది. ప్యాషన్ ఫ్రూట్..

దీనినే కృష్ణా పండు అని కూడా అంటారు. ఈ పాషన్ ఫ్రూట్ లోపల గుజ్జు, గింజలతో నిండి ఉంటుంది. పై తొక్క మాత్రం గట్టిగా చూసేందుకు కాస్త మారేడు కాయకు దగ్గరగా ఉంటుంది. రుచిలో అద్భుతంగా ఉండే ఈ పండు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో 500 కంటే ఎక్కువ రకాలు ఉన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల బ్లడ్ షుగర్, ఊబకాయం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పాషన్ ఫ్రూట్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చక్కెర పెరగదు. దీనితో పాటు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిని అదుపులో ఉంచుతుంది. ప్యాషన్ ఫ్రూట్‌లో పొటాషియం, ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇటువంటి సమ్మేళనాలు పాషన్ ఫ్రూట్ విత్తనాలలో లభిస్తాయి. ఇవి సరైన రక్త ప్రసరణను నిర్వహిస్తాయి. ఇందులో ఉండే పిసెటానాల్, స్కిర్పుసిన్ బి అనే సమ్మేళనం గుండె జబ్బుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్త ప్రసరణను సక్రమంగా నిర్వహిస్తుంది. పాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ, సి మరియు బీటా కెరోటిన్ వంటి పోషకాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. తద్వారా అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతాయి. ప్యాషన్ ఫ్రూట్‌లో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం ద్వారా, శరీరంలోని జీవక్రియ వేగంగా జరుగుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది మరియు బరువును అదుపులో ఉంచుతుంది.

# గులాబీ రేకులతో షర్బత్..

## రుచి, ఆరోగ్యం రెండూ మీ సొంతం!



గూలాబీలతో అందాన్నే కాదు ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవచ్చు. చర్మం, జుట్టు సమస్యలకు గులాబీలను వాడుతూ ఉంటారు. గులాబీలతో ఎన్నో రకాల వంటలు కూడా తయారు చేస్తూ ఉంటారు. గులాబీ రేకులను ఎండ బెట్టి బిర్యానీ వంటి వంటల్లో వాడుతూ ఉంటారు. అయితే గులాబీలో ఎంతో రుచికరమైన షర్బత్‌లు చాలానే తయారు చేసుకోవచ్చు. గులాబీ పువ్వులు అంటే సాధారణంగానే అందరికీ ఇష్టం. గులాబీ పూల నుంచి మంచి సువాసన వస్తూ ఉంటుంది. ఎక్కువగా ఈ పూలను దేవుని పూజకు ఉపయోగిస్తారు. జడ వేసుకుని ఒక్క రోజ్ పెట్టుకున్నా ఎంతో అందంగాన్ని తెచ్చి పెడుతుంది. గూలాబీలతో అందాన్నే కాదు ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవచ్చు. చర్మం, జుట్టు సమస్యలకు గులాబీలను వాడుతూ ఉంటారు. గులాబీలతో ఎన్నో రకాల వంటలు కూడా తయారు చేస్తూ ఉంటారు. గులాబీ రేకులను ఎండ బెట్టి బిర్యానీ వంటి వంటల్లో వాడుతూ ఉంటారు. అయితే గులాబీలో ఎంతో రుచికరమైన షర్బత్‌లు చాలానే తయారు చేసుకోవచ్చు. వాటిల్లో ఒకటి ఇప్పుడు మీ కోసం పరిచయం చేస్తున్నాం. ఇది చాలా సింపుల్‌గా తయారు చేసుకోవచ్చు. మరి ఈ రోజ్ షర్బత్ తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఈ రోజ్ షర్బత్‌ని ఎలా తయారు చేస్తారో ఇప్పుడు తెలుసుకుందాం.

రోజ్ షర్బత్‌కి కావాల్సిన పదార్థాలు: గులాబీ రేకులు, యాలకుల గింజలు, నిమ్మరసం, దానిమ్మ గింజల రసం, పంచదార.

రోజ్ షర్బత్ తయారీ విధానం: ముందుగా గులాబీ రేకులను శుభ్రంగా క్లీన్ చేసి మెత్తగా చేసుకోవాలి. మిక్సీలో వేసి కూడా పేస్ట్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఈ ముద్దను ఓ లోతైన గిన్నెలోకి తీసుకోండి. ఇందులో ఇప్పుడు మరిగించిన నీళ్లను వేసి కలపండి. ఆ తర్వాత యాలకుల గింజలు కూడా వేసి కలిపి మూత పెట్టి రాత్రంతా అలానే ఉంచాలి. ఉదయం మరో గిన్నె తీసుకుని పల్చని వస్త్రం లేదా టీ వడతో వడకట్టాలి. ఇప్పుడు వడకట్టిన నీటిలో పంచదార కలపాలి. పంచదార కరగకపోతే వేడి నీటిలో రోజ్ వాటర్ ఉన్న గిన్నె పెట్టి కరిగించాలి. ఆ తర్వాత ఇందులో దానిమ్మ గింజల రసం, నిమ్మరసం, కూలింగ్ వాటర్ లేదంటే ఐస్ క్యూబ్స్ వేసి కలపాలి. అంతే ఎంతో రుచిగా ఉండే రోజ్ వాటర్ సిద్ధం. ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎండా కాలం నుంచి మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. ఇందులో ఇంకా చియా సీడ్స్, సబ్జా గింజలు కూడా వేసుకోవచ్చు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం : అల్లు అరవింద్




ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్‌కు గాయాలవగా.. ప్రస్తుతం శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇవాళ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్ తో కలిసి కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి పుష్ప టీం రూ.2 కోట్లు పరిహారం ప్రకటించింది. అల్లు అర్జున్ రూ.కోటి, సుకుమార్ రూ.50 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షలు ప్రకటించగా.. పరిహారం చెక్కులను అల్లు అరవింద్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అందజేశారు. ఈ మేరకు అల్లు అరవింద్, దిల్ రాజు కలిసి శ్రీతేజ్ కుటుంబసభ్యులకు నేడు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ కుటుంబానికి మా తరపున మొత్తం రూ.2 కోట్ల పరిహారం అందజేస్తున్నామని.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ త్వరలోనే పూర్తిగా కోలుకుంటున్నామని ఆశిస్తున్నామన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ..శ్రీతేజ్ త్వరగా కోలుకుంటున్నాడు. నిన్నటి నుంచి ఇప్పటివరకు రికవరీ వేగంగా ఉందన్నారు. శ్రీతేజ్ 72 గంటల నుంచి వెంటిలెటర్ లేకుండా ఉన్నాడు. పరిహారం సొమ్ము సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.



## స్టైలిష్‌గా చిరంజీవి కొత్త లుక్



క్లాస్, మాస్, యాక్షన్, కామెడీ, డ్యాన్స్.. ఇలా ఏ జోనర్‌లోనైనా ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే చిరంజీవి తర్వాతే ఎవరైనా అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చి మెగాస్టార్‌గా సక్సెస్‌ఫుల్ జర్నీని కొనసాగిస్తున్నాడు చిరు. గతేడాది చిరంజీవి టైటిల్ రోల్‌లో నటించిన భోళా శంకర్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. తాజాగా చిరు స్టైలిష్ లుక్‌తో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చాడు. చిరంజీవి బ్లాక్ గాగుల్స్ పెట్టుకుని గ్రీనరీలో మెస్మరైజింగ్ మ్యానరిజంతో ఫొటోలు దిగాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏజ్ అనేది కేవలం ఓ నంబర్ మాత్రమేనంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెబుతూ.. యంగ్ హీరోలకు పోటీనిచ్చేందుకు రెడీ అంటున్నాడు చిరు . ఇంతకీ చిరంజీవి సర్‌ప్రైజ్ లుక్‌లో కనిపించడం వెనుక స్పెషలేమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు, సినీ జనాలు. విశ్వంభర చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమాకు సంతకం చేశాడు చిరు.

## క్రిస్మస్ స్పెషల్ పోస్టర్..

### బాలకృష్ణ డాకు మహారాజ్ టీం ఇదే

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ క్రిస్మస్ కానుకగా స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాలోని లీడ్ క్యారెక్టర్లను పరిచయం చేశాడు. బాలకృష్ణ ఓ వైపు గండ్రగొడ్డలి చేతబట్టి కనిపిస్తుండగా.. మరోవైపు ఊర్వశి రౌటేలా పిస్తోల్ పట్టుకుంది. బాబీడియోల్, ప్రగ్యాజైశ్వాల్, శ్రద్ధాశ్రీనాథ్ పాత్రలు ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చేశాడు. తాజా లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న Texas Trust CU Theatreలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనుంది.

## నేను రాత్రంతా తాగేవాడిని..

**తన వ్యసనాల గురించి అమీర్‌ఖాన్ షాకింగ్ కామెంట్స్**



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమీర్ ఖాన్ ప్రస్తుతం నిర్మాతగా, యాక్టర్‌గా బిజీగా ఉన్న అమీర్ ఖాన్ హీరోగా సితారే జమీన్ పర్ చేస్తున్నాడు. తాజాగా తన వ్యసనాల గురించి షాకింగ్ విషయాలు బయటపెట్టాడు అమీర్ ఖాన్. తన కెరీర్‌లో ఒక్కోసారి రాత్రంతా తాగేవాడినన్నాడు. బీటౌన్ మిస్టర్ పర్‌ఫెక్ట్ బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ.. అమీర్‌ఖాన్ తనకు తాను అంతర్గతంగా చాలా సమస్యలతో పోరాడాల్సి వచ్చిందంటూ చెప్పుకొచ్చాడు. ఓ చిట్‌చాట్‌లో దీని గురించి అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. నేను మద్యానికి బానిసను. అంతేకాదు నేను రాత్రంతా తాగిన సందర్భాలు ఉన్నాయి. నా వ్యక్తిగత ఆరోగ్యం, శ్రేయస్సుతో సంబంధం లేకుండా స్మోక్ చేసేవాడిని. ఈ అలవాట్లు నా జీవితానికి, నా కెరీర్‌కు కూడా హానికరమని నాకు బాగా తెలుసు, కానీ నేను మాత్రం వాటిని అంతం చేయలేకపోయాను. ఈ క్రమంలో నేను సినిమాను ఎక్కువగా ప్రేమించడం మొదలుపెట్టాను. అదే నా జీవితాన్ని మార్చింది. సినిమా పట్ల నాకున్న ప్రేమ నా వ్యసనాలకు చెక్ పెట్టేలా చేసింది. అలా చివరికి నా అలవాట్లను వదిలిపెట్టానంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. సితారే జమీన్ పర్ సినిమాకు అమీర్ ఖాన్ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నాడు. మరోవైపు రజనీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కూలీలో అతిథి పాత్రలో నటిస్తున్నాడు. హెూంబ్యానర్ అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌పై సన్నీడియోల్, ప్రీతి జింటా కాంబోలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా లాహెూర్ 1947 చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332